# పంట కాలువల ఆధునీకరణకు 1.73 కోట్లు మంజూరు

గుంటూరు,గుంటూరు జిల్లా ప్రతిపాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న పంట కాలువల ఆధునీకరణకు ప్రభుత్వం 1. 73 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు.గుంటూరు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో పంట కాలువలు పూడుకుపోయి రైతులు నీరందక తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. షార్ట్ టెండర్ తో నాణ్యమైన పనులు చేసి రైతులకు సకాలంలో సాగు నీరు అందించేందుకు ప్రణాళికల రూపొందించినట్లు ఆయన తెలిపారు.ప్రతిపాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీనెల సమీక్షించి ప్రాధాన్యతల వారీగా లక్ష్యాలు నిర్ణయిస్తామ ని,నెల రోజులలోపు నియోజకవర్గంలో చేపట్టాలనుకున్న పనులను గుర్తించామని చెప్పారు.గత ఐదేళ్ళలో ప్రభుత్వం కాల్వల గురించి పట్టించుకోలేదని,పూడిక తీత పనులకు గాను మొదటి క్యాబినెట్‌లోనే సీఎం ఆమోదించారని ,నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని అన్నారు

RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 63 బుధవారం 03-07-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# గత ప్రభుత్వ విధానాలతో నిర్మాణరంగం కుదేలు



**ఇసుక మాఫియాతో దెబ్బతిన్న సామాన్యులు**
**ఉచిత ఇసుక పాలసీతో గతంలో మంచి ఫలితాలు**
**ధరల పెరుగుదలపైనా కార్యాచరణ సిద్ధం**
**అధికారులు, మంత్రులతో సమీక్షలో సిఎం చంద్రబాబు**

అమరావతి,జూలై2 : గత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యల్లో ఉన్నారని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ధరల పెరుగుదల వల్ల సామాన్యులు ఇక్కట్లు పడుతున్నందున ధరల నియంత్రణపైనా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇసుక, రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై సచివాలయంలో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా సమీక్షలు నిర్వహించారు. పాలనలో మార్పు స్పష్టంగా కనిపించేలా.. అధికారులు వేగంగా పని చేయాలని తేల్చిచెప్పారు. 2014 నుంచి 2019 వరకు ఇసుక సరఫరాలో అమలు చేసిన పాలసీలను, ఆ తరువాత వైకాపా ప్రభుత్వం తెచ్చిన విధానాలను అధికారులు వివరించారు. 2016లో తెచ్చిన ఉచిత ఇసుక పాలసీ వల్ల వచ్చిన ఫలితాలు... తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పాలసీలు మార్చడం వల్ల జరిగిన నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందని అధికారులు తెలిపారు. ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు, ఏజెన్సీలకు ఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా, అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయన్నారు. సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, ఆన్‌లైన్ విధానం సరిగా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని వివరించారు. ప్రైవేటు ఏజెన్సీలు ఎంత మేర తవ్వకాలు జరిపాయి, ఎంత మేర అమ్మకాలు జరిపాయనే విషయంలో కూడా ఎలాంటి పరిశీలన, పర్యవేక్షణ జరగలేదని వెల్లడించారు. తక్షణం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని సీఎం .. అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో రోడ్లను బాగు చేయడం ఒక విధానం అయితే... తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం, వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై దృష్టి సారించాలని సూచించారు. ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లు.. ఏ మేర దెబ్బతిన్నాయి అనే విషయంలో సత్వరమే నివేదికలు సిద్ధం చేయాలన్నారు. రోడ్ల మరమ్మతులకు సంబంధించి సాంకేతికంగా అందుబాటులోకి వచ్చిన కొత్త విధానాలపై అధ్యయనం చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న ప్పటికీ వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. ఆర్థిక సమస్యలు ఉన్నా... ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. నిత్యావసర సరకుల భారం తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిత్యావసర సరకుల ధరలపై వ్యవసాయ, మార్కెటింగ్, సివిల్ సప్లై శాఖల అధికారులు, మంత్రులతో సమీక్ష చేశారు. బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. డిమాండ్ కు సరిపడా సరఫరా లేక కంది పప్పు ధర అంతకంతకూ పెరుగుతోందని అధికారులు తెలిపారు. అలాగే టమోటా, ఉల్లిపాయల ధరలు ఒక్కోసారి అనూహ్యంగా పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతోందని వెల్లడించారు. ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణకు ఆయా సరుకుల దిగుమతుల కోసం అవసరమైన చోట కేంద్రంతో కూడా సంప్రదింపులు జరుపుదామని సీఎం అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 122 రైతుబజార్లు ఉన్నాయని అధికారులు చెప్పగా, నిర్వహణ సరిగా లేక వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం నెరవేరడం లేదని చంద్రబాబు అన్నారు. మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్‌రెడ్డి, కె.అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్‌తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు సమీక్షల్లో పాల్గొన్నారు.

# కాంగ్రేసేతర ప్రధానిని జీర్ణించుకోలేని రాహుల్

**రాహుల్ ప్రసంగం తీరు దారుణం**
**ఆయనలా ఎవరూ ప్రవర్తించరాదు**
**ఎన్‌డిఎ ఎంపిలకు ప్రధాని మోడీ ఉద్బోధ**



న్యూఢిల్లీ,జూలై2 : కాంగ్రెస్సేతర నేత వరుసగా మూడోసారి ప్రధాని కావడాన్ని హస్తం పార్టీ జీర్ణించుకోలేకపోతోందని నరేంద్రమోదీ విమర్శించారు. ప్రతిపక్ష నేత హోదాలో ఉండి రాహుల్ గాంధీ సభలో అవమానకర ప్రసంగం చేశారని దుయ్యబట్టారు. ఆయనలా ఎవరూ ప్రవర్తించొద్దని.. ఎన్డీయే ఎంపీలంతా పార్లమెంటరీ విధి విధానాలను తప్పనిసరిగా పాటించాలని ప్రధాని సూచించారు.ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం మంగళవారం జరిగింది. ఈసందర్భంగా అధికార పక్ష ఎంపీలకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన సభ్యులు నిబంధనల విషయంలో సీనియర్లను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా కాంగ్రెస్, రాహుల్‌గాంధీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. సమావేశంలో మోదీ ప్రసంగం వివరాలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. సోమవారం పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత ప్రవర్తించిన తీరు అమర్యాదకరం. స్పీకర్ స్థానాన్ని ఆయన అవమానించారు. ఆయనలా ఎన్డీయే సభ్యులెవరూ ప్రవర్తించొద్దు. కొన్ని దశాబ్దాల పాటు ప్రధాని కుర్చీని ఓ కుటుంబం తన గుప్పిట్లో ఉంచుకుంది. కానీ మా ప్రభుత్వం దేశ నేతలందరికీ సమాన గౌరవం ఇస్తుంది. పార్టీలకు అతీతంగా దేశంలోని ప్రతీ ఎంపీ తమ కుటుంబసభ్యులతో కలిసి ప్రధానమంత్రి సంగ్రహాలయ్ (గతంలోని నెహ్రూ మ్యూజియం)ను సందర్శించాలి. అందులో మాజీ ప్రధాని నెహ్రూ నుంచి మోదీ వరకు ప్రధానుల ప్రయాణాన్ని అందంగా ప్రదర్శించారు. వారి జీవిత విశేషాలను మనమంతా తెలుసుకోవాలని ప్రధాని ఎంపీల (ఔఅం ఓఖబ)కు సూచించినట్లు రిజిజు తెలిపారు. ఎంపీలు తాము మాట్లాడాలనుకున్న అంశంపై ముందుగానే అధ్యయనం చేయాలని మోదీ తెలిపారు. మీడియా ముందు అనవసర వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించారు. సొంత నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ చేరువగా ఉండాలని, దేశ సేవకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని సూచనలు చేశారు.

# విజయవాడ చేరుకున్న మాజీ సిఎం జగన్

**గనంగా స్వాగతం పలికిన వైకాపా నేతలు**
**నేరుగగా తాడేపల్లి నివాసం చేరిక**



విజయవాడ,జూలై2: వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి తాడేపల్లి నివాసానికి తిరిగి వచ్చారు. మధ్యాహ్నం సమయంలో విజయవాడ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. వెల్లంపల్లి శ్రీనివాసరావు, దేవినేని అవినాష్ లతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు ఎయిర్ పోర్టుకు వచ్చారు. వారంతా సీఎం సీఎం అనే నినాదాలు చేశారు. జగన్ వారినందర్నీ పలకరిస్తూ వెళ్లారు. కొంత మంది కార్యకర్తల దగ్గరకు వెళ్లి మాట్లాడే ప్రయత్నం చేశారు. ఎయిర్ పోర్టు నుంచి నేరుగా తాడేపల్లి నివాసానికి వెళ్లారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసే వరకూ తాడేపల్లి నివాసంలో ఉన్నారు. ఆ తర్వాత స్పీకర్ ఎన్నికలో కూడా పాల్గొనకుండా పులివెందుల పర్యటనకు వెళ్లారు. అక్కడ మూడు రోజులుగా ఉన్న తర్వాత బెంగళూరు వెళ్లారు. కొద్ది రోజులు విశ్రాంతి తీసుకుని ఆయన తిరిగి తాడేపల్లికి వచ్చారు. ఇక నుంచి పార్ట ఓటమిపై ఆయన సమీక్షలు చేసే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈవీఎంలను నిందిస్తూ కూర్చుకోవడం కన్నా వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ఓటమికి కారణాలను విశ్లేషించుకోవడం మంచిదని భావిస్తున్నారు. కొంత మంది సీనియర్ నేతలతో జగన్ ఇప్పటికే సమావేశం అయ్యారు. అయితే అవన్నీ క్యాజువల్ మీటింగ్స్. ఓటమికి కారణాలు తేల్చే సమావేశాలను ఇంకా పెట్టలేదు. ఇప్పుడు నియోజకవర్గాల వారీగా లేదా జిల్లాల వారీగా సమవేశాలు పెట్టాలని అనుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం.. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమ కేసులు, దాడులు వంటి ఘటనలన్నింటినీ బయటకు తీసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో చాలా మంది నేతలు అజ్ఞాతంలోకి వెళ్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో క్యాడర్ కు భరోసా ఇచ్చేందుకు జగన్ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన ఘటనల్లో బాధితుల్ని పరామర్శిస్తానని అందరికీ అండగా ఉంటానని ప్రకటించారు. వైసీపీ ఓడిపోయిందని చాలా మంది ఆత్మహత్యలు చేసుకోవడం .. మనస్తాపంతో గుండెపోటుకు గురవడం వంటి ఘటనల్లో పెద్ద ఎత్తున జనం చనిపోయారని వారందరికీ ఓదార్పునిచ్చేలా యాత్ర చేస్తానని జగన్ ఇప్పటికే చెప్పారు. డిసెంబర్ లేదా జనవరి నుంచి యాత్ర ప్రారంభమవుతుందని జగన్ చెప్పారు. ప్రభుత్వంపై ఇప్పుడే విమర్శలు చేయబోమని .. తాము సమయం ఇస్తామని .. ఆరు నెలల తర్వాత హామీల అమలును చూసి ఉద్యమిస్తామని వైసీపీ నేతలు చెబుతున్నారు.

# ఈ నెల 6 న ఏపీ సీఎం చంద్రబాబు... రేవంత్ రెడ్డి భేటీ...



హైదరాబాద్,తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల భేటీకి రంగం సిద్ధం అయ్యింది. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తైనా.. ఇంకా రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృ తంగా మిగిలిన అంశాలపై చర్చించేందుకు సీఎం చంద్రబాబు చొరవ తీసుకున్నారు.ఇందులో భాగంగానే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ సీఎం చంద్రబాబు లేఖ రాశారు. 6వ తేదీన మీరున్న చోటుకే వస్తానని లేఖలో ప్రస్తావించారు. చంద్రబాబు లేఖపై రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.చంద్రబాబు లేఖపై రేవంత్ రెడ్డి లేఖ రాసే అవకాశం ఉంది. అన్ని సవ్యంగా జరిగితే ఈనెల 6వ తేదీన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరగనుంది. ప్రజా?భవన్‌లోనే ఇద్దరు భేటీ అయ్యే అవకా శం ఉంది.విభజన అంశాలు, అపరి ష్కృత అంశాలపై చర్చించే అవకాశం ఉంది.విభజన అంశాలపై కూర్చొని మాట్లాడుకుంటే.. ఎంత ఝఠిలమైన సమస్య అయినా సమసిపోతుందని చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు.మరి దశాబ్ద కాలంగా అపరి ష్కృతంగా మిగిలి ఉన్న సమస్యలు ఓ కొలిక్కి రానున్నాయా..? సీఎం హోదాలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి తొలి సమా వేశం ఎలా జరగనుంది..? అనే అంశం ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన జరిగి పదేళ్లు పూర్తైంది. ఆస్తుల విభజనకు సంబంధించిన అనేక అంశాలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి.ఢిల్లీలోని ఏపీ భవన్, పటౌడీ హౌజ్, నర్సింగ్ హాస్టల్‌ను మాత్రమే విభజిస్తూ ఈ ఏడాది మార్చి 15న కేంద్ర హోం శాఖ నిర్ణయం తీసుకొంది.దీనికి రెండు రాష్ట్రాలూ అంగీకరించాయి. కీలకమైన తొమ్మిది,పదిషెడ్యూళ్లలోనిఆస్తులను విభజించాల్సిఉంది. వాస్తవానికి ఈ రెండు అంశాలే తెలుగు రాష్ట్రాలకు ముఖ్యం కానున్నాయి. మరి రెండు రాష్ట్రాల సీఎంల భేటీలో వీటిపై ఏమేరకు క్లారిటీ వస్తుందో వేచి చూడాలి మరి.

# నీట్‌పై ఈరోజైనా చర్చించండి

**విద్యార్థుల్లో విశ్వాసం కలిగించాలి**
**ప్రధాని మోడీకి రాహుల్ లేఖ**

న్యూఢిల్లీ,జూలై2 : ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. నీట్ వ్యవహారంపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగేలా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా నీట్ అంశంపై చర్చకు ప్రధాని మోదీ నాయకత్వం వహిస్తే సముచితంగా ఉంటుందని విశ్వసిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జూన్ 28న నీట్ వ్యవహారంపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చించాలని విపక్షాలు కోరగా.. అందుకు నిరాకరించారన్నారు. సోమవారం కూడా ఇదే అంశంపై మళ్లీ చర్చకు అడిగిన విషయాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తు చేశారు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తామని స్పీకర్ విపక్షాలకు హామీ ఇచ్చారని లేఖలో పేర్కొన్నారు. నీట్ ఆశావహుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్.. ఈ వ్యవహారంపై నిర్మాణాత్మకంగా అడుగులు వేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నీట్ పరీక్షపై తక్షణమే దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఇది మన ఉన్నత విద్యా వ్యవస్థలో కుళ్లును బహిర్గతం చేసిందన్నారు. గత ఏడేళ్లలో 70కి పైగా పేపర్ లీకేజీలు జరిగాయని, వీటితో 2కోట్ల మంది విద్యార్థులపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు ధైర్యంగా, నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకుంటారని మనవైపే చూస్తున్నారని తెలిపారు. అందువల్ల పార్లమెంట్‌లో జరిగే చర్చ విద్యార్థుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు తొలి అడుగుగా ఉండాలన్నారు. నీట్ అంశం తీవ్రత దృష్ట్యా బుధవారం లోక్‌సభలో చర్చకు సులభతరం చేసేలా చూడాలని అభ్యర్థిస్తున్నట్లు లేఖలో తెలిపారు.



# ఏపీలో మహిళల అదృశ్యంపై క్యాబినెట్లో చర్చించి నిర్ణయం : పవన్‌కల్యాణ్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని సంవత్సరాలుగా అదృశ్యమైన మహిళల జాడ కోసం క్యాబినేట్‌లో చర్చించి ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పుతామని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వెల్లడించారు. కాకినాడ కలెక్టరేట్‌లో మంగళవారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఏపీలో 30 వేల మంది మహిళలు అదృశ్యం కావడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఓ కుటుంబం తనకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన పోలీసులు 48 గంటల్లో మహిళా జమ్ము(ఏజీఎబీ) లో ఉందని గుర్తించిన పోలీసు యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. పోలీసులు తీసుకున్న చర్యల వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు.పోలీసులు తలుచుకుంటే కొంత సత్ఫలితాలు సాధిస్తారని, ఏపీ పోలీసుల పై ఆ నమ్మకం ఉందని అన్నారు. గత ఐదేండ్ల వైసీపీ పాలనలో అనేక మంది తల్లులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. ప్రభుత్వ శాఖలో సిబ్బంది కొరత ఉందని వాటిని భర్తీ చేయడంపై చర్చ జరుగాలని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే పెట్టుబడులు వస్తాయని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. కోతకు గురైన ఉప్పాడ సముద్ర తీరాన్ని సందర్శిస్తానని అన్నారు.

# మాజీ సిఎం జగన్ ఇంటి వద్ద అడ్డంకులు తొలగింపు

గుంటూరు,జూలై2 : వైకాపా హయాంలో గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మాజీ సీఎం జగన్ నివాసం చుట్టూ సామాన్యులెవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించి ఇబ్బందులకు గురిచేశారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ మార్గంలోని అడ్డంకులను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారు. తాజాగా, సోమవారం రాత్రి జగన్ నివాసానికి వెళ్లే నాలుగు లైన్ల రహదారిలో రాకపోకలు మరింత సుగమమయ్యేలా చర్యలు చేపట్టారు. వాహనాలను నిలిపివేయకుండా వెళ్తే కట్టడి చేసే టైర్ కిల్లర్లు ), హైడ్రాలిక్ బుల్లెట్లను క్రేన్ సాయంతో తీసివేశారు. ఇవన్నీ విద్యుత్‌తో పనిచేస్తాయి. వీటితో పాటు రోడ్డుపై వేసిన రెయిన్ ప్రూఫ్ టెంట్లు, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం వైపున ఉన్న పోలీసు చెక్‌పోస్టును సైతం ఎత్తివేశారు. తొలగించిన సామగ్రిని లారీలో తరలించారు. రహదారి వెంట కంటైనర్లు మాత్రం అలాగే ఉన్నాయి.

# సంపాదకీయం

బుధవారం 03-07-2024

## చదువు కంటే పెళ్లిళ్లకే ప్రిఫరెన్స్

మన దేశంలో చాలా మంది చదువుకన్నా పెళ్లిళ్లకే రెండింతలు ఎక్కువ ఖర్చు చేస్తున్నారట. వివాహం జీవితంలో ముఖ్యమైన ఘట్టమే. కానీ, కొంతకాలంగా దీనికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. పెళ్లి చూపుల నుంచి మొదలు కుని పెళ్లి తర్వాత జరిగే వివిధ కార్యక్రమాల వరకు ఎక్కడా తగ్గకుండా ఖర్చు పెడుతున్నారు. మేరకు ప్రముఖ బ్రోకరేజీ సంస్థ జెఫరీస్ తమ సర్వేలో గుర్తించింది. భారత వివాహ పరిశ్రమ పరిమాణం రూ.10 లక్షల కోట్లకుపైనే ఉంటుందని అంచనా వేసింది. ఆహారం, నిత్యావసరాల తర్వాత పెళ్లి ఖర్చే ఎక్కువగా చేస్తున్నట్లు జెఫరీస్ వెల్లడించింది.భారత మార్కెట్‌లో ఏటా 80 లక్షల నుంచి కోటి వరకు వివాహాలు జరుగుతాయని సర్వే సంస్థ అంచనా వేసింది. చైనాలో 70 లక్షల నుంచి 80 లక్షల పెళ్లిళ్లు, అమెరికాలో 20 లక్షల నుంచి 25 లక్షల వరకు పెళ్లిళ్లు జరుగుతాయని జెఫరీస్ సంస్థ వివరించింది. అమెరికాతో పోలిస్తే భారత వివాహ పరిశ్రమ రెండింతలు ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. వివాహాలను ప్రత్యేక రీటైల్ కేటరిరీలుగా వర్గీకరిస్తే.. ఆహారం, నిత్యావసరాల తర్వాత రెండో అతిపెద్ద విభాగంగా ఇదే ఉంటుందని వెల్లడించింది.మన దేశంలో వివాహాలను ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తారు. సంస్కృతి, సంప్రదాయాల పేరిట వివిధ కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహిస్తారు. ఇటీవల ప్రీ వెడ్డింగ్, పోస్టు వెడ్డింగ్‌తోపాటు అలంకరణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందుకు పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నారు. దుస్తులు, ఆభరణాల వంటి పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తారు. వాహనాలు, ఎలక్ట్రానిక్స్ రంగాలకూ భారీగా ఖర్చు చేస్తున్నారు. చాలా మంది పెళ్లిని ప్రతిష్టాత్మకంగా భావించి తమ తాహతుకు మించి ఖర్చు చేస్తున్నారని జెఫరీస్ నివేదిక వెల్లడించింది.భారత దేశంలో సగటున ఒక పెళ్లికి రూ.12.50 లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు సర్వే సంస్థ తెలిపింది. ఆర్థిక స్తోమతను బట్టి ఈ ఖర్చు ఇంకా పెరుగతుందని పేర్కొంది. ఒక్కో పెళ్లికి చదువు కన్నా రెండింతలు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో అమెరికాలో విద్యకు చేసే ఖర్చుతో పోలిస్తే.. పెళ్లికి చేసే ఖర్చు అందులో సగమేనని తెలిపింది.ఇక అంతర్జాతీయంగా పోలిస్తే భారతీయ వివాహాలకు ఖరీదైన ప్రదేశాలు వేదికగా, అతిథులకు మర్యాదలు, పసందైన వంటకాలు, ఆడంబరాలు జరుగుతాయని జెఫరీస్ నివేదిక తెలిపింది. దుస్తులు, ఆభరణాలు, ఆతిథ్యం, క్యాటరింగ్, రవాణా వంటి రంగాల కార్యకలాపాలు పంజుకుంటాయని పేర్కొంది. దేశంలో ఏటా కొనుగోలు చేసే ఆభరణాల్లో సంగం పెళ్లిళ్ల కోసమే చేస్తారని తెలిపింది. దుస్తుల అమ్మకాల్లో 10 శాతం వివాహాలకే వివాహాలే అని పేర్కొంది. పెళ్లి కోసం ఆరు నెలల ముందు నుంచే ఏర్పాట్లు చేస్తారని గరిష్టంగా 50 వేల మంది వరకు అతిథులు హాజరవుతుంటారని తెలిపింది.బడ్జెట్ నిర్వహణతో పాటు, అత్యవసర నిధులను సృష్టించడం కూడా ముఖ్యం. వార్షిక ప్రాతిపదికన భారత్‌లో సుమారు 80 లక్షల నుంచి కోటి వరకు పెళ్లిళ్లు జరుగుతున్నాయని చెప్పిన జెఫరీస్.. చైనాలో ఈ సంఖ్య 70 నుంచి 80 లక్షల వరకు ఉందని.. యూఎస్‌ఏలో ఇది 20 నుంచి 25 లక్షల వరకు ఉందని వివరించింది. ఇక్కడే మరో ఆసక్తికర విషయం వెల్లడించింది. అగ్రరాజ్యం అమెరికాలో పెళ్లిళ్ల కోసం 70 బిలియన్ డాలర్ల వరకు ఖర్చు చేస్తుండగా.. అక్కడితో చూసినా మన దేశంలో దాదాపు రెట్టింపు ఖర్చు చేస్తున్నారని వివరించింది.ఇక జెఫరీస్ రిపోర్ట్ ప్రకారం.. భారత్ కంటే చైనాలో మాత్రం వివాహాల కోసం అధికంగానే ఖర్చు చేస్తున్నారట. చైనాలో ఇది ఏడాదిలో సగటున 170 బిలియన్ డాలర్ల వరకు ఉంది. మన దేశంలో ప్రస్తుతం ఒక అంచనా ప్రకారం.. ఆహారం సహా నిత్యవసరాల కోసం ఏటా రూ. 56.52 లక్షల కోట్లు వెచ్చిస్తున్నారు. తర్వాత వివాహ పరిశ్రమే రెండో స్థానంలో ఉంది.ఉదాహరణకు.. కష్ట సమయాల్లో మీ వద్ద డబ్బు లేదని అనుకుందాం.. అప్పుడు మీరు దీని కోసం అత్యవసర డబ్బును ఉపయోగించవచ్చు. మీరు అత్యవసర నిధిని మీ బ్యాంక్ ఖాతాలో లేదా మ్యూచువల్ ఫండ్, లిక్విడ్ స్కీమ్‌లో ఉంచుకోవచ్చు.. తద్వారా అత్యవసర సమయాల్లో దీనిని ఉపయోగించుకోవచ్చు..భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తే, ఖర్చుల నిర్వహణకు కొన్ని వస్తువులను తగ్గించుకోవచ్చు. ఉదాహరణకు, ఎటువంటి కారణం లేకుండా చేసే ప్రతి నెలా షాపింగ్ ను వాయిదా వేయవచ్చు. అలాగే.. డిన్నర్, పార్టీలు, వీకెండ్ ఎంజాయ్మెంట్ ఇలాంటి కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీరు మీ బడ్జెట్‌ను సులభంగా నిర్వహించుకోవచ్చు..ఇంటి నుంచి పదే పదే కిరాణా సామాను ఆర్డర్ చేసే బదులు, ఒక లిస్ట్ ప్రిపేర్ చేసుకుని ఒక్కసారే ఆర్డర్ చేసుకోవడం మంచిది. దీనితో మీరు కొన్ని వస్తువులను చౌకగా కొనుగోలు చేయవచ్చు. నెల ప్రారంభం కావడానికి ముందే మీరు జాబితాను సిద్ధం చేసుకుని ఓ ప్రణాళికతో ఖర్చు చేస్తే.. పెరిగిపోతున్న వ్యయాలను నియంత్రించుకోవచ్చు..బడ్జెట్‌ను నిర్వహించడానికి సులభమైన మార్గం ఏమిటంటే, ఖర్చు ఆదాయంలో 80 శాతం ఉండాలి. కనీసం 20 శాతం పొదుపు చేయాలి లేదా పెట్టుబడి పెట్టాలి. అలాగే, అనవసర ఖర్చులను, అసరం లేని వస్తువుల కొనుగోలును నివారించండి. తరచూ మాల్ లేదా షాప్‌లను సందర్శిస్తూ.. ఇష్టపడిన వాటిని వెంటనే కొనుగోలు చేయాలని అనుకోకండి.. ఇలా చేయడం ద్వారా అనవసర ఖర్చులు పెరుగుతాయి.

## పవర్ చూపిస్తున్న నాదెండ్ల మనోహర్



కాకినాడ, జూలై 2, ఆంధ్రప్రదేశ్ లో కొత్త మంత్రి వర్గం ఏర్పాటయి పక్షం రోజులు కూడా కాలేదు. అయితే మంత్రులు అందరితో పోలిస్తే నాదెండ్ల మనోహర్ తన స్పెషాలిటీ చూపిస్తున్నారు. తనకున్న అనుభవాన్ని ఆయన ఉపయోగించి మరీ ఆయన తనకు కేటాయించిన శాఖలో ప్రక్షాళన చేపడుతున్నారు. అవినీతి ఎక్కువగా కనిపించే శాఖల్లో ఒకటి పౌర సరఫరాల శాఖ ఒకటి. ఈ శాఖ ద్వారా పేదలకు సక్రమంగా సేవలందిస్తే ఇటు ప్రభుత్వానికి, అటు పార్టీకి మంచి పేరు వస్తుంది. పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన నాదెండ్ల మనోహర్ తొలి రోజే ఆ శాఖల ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. సమీక్షలతో సరిపెట్టకుండా... కేవలం సమీక్షలతో సరిపెట్టలేదు. ఆయన ఫీల్డ్ లెవెల్ కు వెళ్లి మరీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పౌరసరఫరాల గోదాముకు వెళ్లి ప్రజలకు అందించే బియ్యం, పంచదార, నూనె వంటి వస్తువుల్లో నాణ్యతను పరిశీలించారు. నూనె, పంచదార తక్కువ తూకంతో ఉన్నట్లు కనుగొన్న నాదెండ్ల మనోహర్ అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డర్స్ పాస్ చేశారు. తూకం సక్రమంగా లేకపోతే ఊరుకునేది లేదని గట్టి వార్నింగ్ లు పంపారు. తూకం తక్కువయితే అందుకు ఉన్నతాధికారులనే బాధ్యులను చేస్తానని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పౌర సరఫరాల శాఖను గాడిన పెట్టాలంటే ముందు ఉన్నతాధికారులను కంట్రోల్ లో పెట్టాలని ఆయన తీసుకుంటున్న నిర్ణయం సత్ఫలితాలనిస్తున్నాయి.. ఇక అంతటితో ఆగలేదు. కాకినాడ వెళ్లారు. కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం దారి మళ్లుతుందని గత ఎన్నికల సందర్భంగా జనసేన, టీడీపీ అగ్రనేతలు ఆరోపించారు. ఇందులో నిజానిజాలు నిగ్గుతేల్చేందుకు నాదెండ్ల రెండు రోజుల పాటు కాకినాడలోనే మకాం వేశారు. అధికారులతో సమీక్ష నిర్వహించి ఊరుకోలేదు. కాకినాడలో రేషన్ మాఫియా ఆటకట్టించేందుకు గోదాముల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. 7,615 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి అందరినీ ఆశ్చర్య పరిచారు. కాకినాడ పోర్టు నుంచి రేషన్ సరుకులు ఇతర దేశాలకు మళ్లుతున్నాయని ఆయన తనిఖీల తర్వాత ఆరోపించారు. కాకినాడ పట్టణ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబీకుల హస్తం ఉందని ఎన్నికల సమయంలోనూ పవన్ కల్యాణ్ ఆరోపించారు. దీంతో కాకినాడపై నాదెండ్ల స్పెషల్ ఫోకస్ పెట్టారు. కాకినాడలో తొలిరోజు ఆరు గోదాముల్లో లోపాలున్నట్లు గుర్తించామని నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కాకినాడలో వ్యవస్థీకృతమైన మాఫియా ఉందని, రేషన్ మాఫియా అక్రమాలపై సీబీఐ విచారణను తాము కోరనున్నట్లు నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సొంత నౌకను ఏర్పాటు చేసుకుని కాకినాడ పోర్టు నుంచి ఎవరు రేషన్ సరుకులను తరలిస్తున్నారో వారికి పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. నాదెండ్ల మనోహర్ ఫీల్డ్ లెవెల్ విజిట్స్ అధికారుల గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నాయి. జనసేన పార్టీకి చెందిన మంత్రిగా ఆయన తీసుకుంటున్న చర్యలపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రత్యేకంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా నాదెండ్ల పనితీరును ప్రత్యేకంగా ప్రశంసించినట్లు తెలిసింది.

అడ్డంగా బుక్కైన ద్వారంపూడి

రేషన్ బియ్యం స్కామ్‌ను ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ స్కామ్‌లో కాకినాడ సిటీ వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి ఉచ్చు బిగుస్తోంది. రెండు రోజులుగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడలో మకాం వేశారు. కాకినాడ సిటీలో, పోర్టులో స్వయంగా మంత్రి నాదెండ్ల తనిఖీలు చేశారు. కాకినాడ పోర్టులో అశోక్ ఇంటర్నేషనల్, హెచ్ వన్ గోడౌన్లలో భారీగా రేషన్ బియ్యం గుర్తించారు.ఆ బియ్యాన్ని ఆఫ్రికాకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం అందుకుని అధికారులు.. రెండు గోడౌన్లను సీజ్ చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అంతా.. ద్వారంపూడి ఫ్యామిలీ కనుసన్నల్లో జరిగిందటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాకినాడ పోర్టును ద్వారంపూడి.. తన అక్రమాలకు అడ్డాగా మార్చుకున్నాడని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ద్వారంపూడి అరాచకాలు చూసి తానే ఆశ్చర్యపోయానని చెప్పుకొచ్చారు.తనిఖీలు పూర్తి అయ్యేంత వరకు పోర్టు నుంచి బియ్యం రవాణా నిలిపివేశారు. రాష్ట్రంలో పేదల పొట్ట కొట్టి అదే రేషన్ బియ్యాన్ని ఆఫ్రికన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారంటూ మండిపడ్డారు. పౌరసరఫరాల శాఖ సంబంధించి శాఖపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. పూర్తిస్థాయి పరిశీలన జరిపాక.. సీఐడీతో విచారణ కూడా జరిపిస్తామని మంత్రి నాదెండ్ల అన్నారు

## సంక్షేమంతో పాటు స్వాంతన

విజయవాడ, జూలై 2,వైసీపీ అధినేత జగన్ ఓటమి నుంచి బయటపడి కొంత పాలన ఎలా చేయాలన్న దాని గురించి అనుభవజ్ఞులైన వారి నుంచి నేర్చుకోవాల్సి ఉంది. తన తండ్రి వైఎస్సార్ నుంచి చాలా నేర్చుకోవచ్చు. ఆయన పాలన ఎలా సాగించారో? ఎలా ప్రజలకు చేరువగా ఉండే వాళ్లో జగన్ కు తెలియనిది కాదు. ఎందుకంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనను జగన్ దగ్గరుండి చూశారు. ఆయన నిత్యం ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలు వింటూ వాటి పరిష్కారానికి పాటుపడే వారు. అందుకే వైఎస్సార్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీని రెండోసారి కూడా అధికారాన్ని అప్పగించారు జనం. ఇటు సంక్షేమంతో పాటు అటు అభివృద్ధిని కూడా పరుగులు తీయించడమే కాకుండా, వ్యక్తిగత సమస్యలను కూడా పరిష్కరించేందుకు వైఎస్సార్ చేసిన కృషి వల్లనే కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004, 2009 లో అధికారంలోకి రాగలిగింది. చంద్రబాబు నుచూసి జగన్ పాలన విషయంలో ఎన్నో విషయాలు నేర్చుకోవాలి. ఈరోజు చూస్తే రాష్ట్రమంతటా పింఛన్ల పంపిణీ జరిగింది. ఇది ఇంటికి వెళ్లి ఇవ్వడం కొత్తగాదు. జగన్ హయాంలో వాలంటీర్లు ఇంటికి వెళ్లి ఇచ్చిందే. అయితే తాను అధికారంలోకి రాగానే చంద్రబాబు నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్లారు. వారికి స్వయంగా పంపిణీ చేశారు. రాష్ట్రమంతటా ఎమ్మెల్యేలను పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యులను చేశారు. అంటే ఎమ్మెల్యేలకు పని అప్పచెప్పడమే కాదు.. వారిని ప్రజలకు చేరువయ్యేలా చంద్రబాబు తాను కూడా రంగంలోకి దిగి అందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఈరోజు ఏపీలో అధికార పార్టీ ఒకరకమైన సానుకూల వాతావరణం ఏర్పరచుకుంది. సచివాలయం సిబ్బందిని మాత్రమే పింఛన్లకు పంపలేదు. వారితో పాటు ఎమ్మెల్యేలను కూడా పంపారు. కానీ 136 సార్లు బటన్ నొక్కానన్నావు. 2.75 లక్షల కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశానని చెప్పావు. నిజమే కావచ్చు. కానీ పబ్లిసిటీ ఏదీ? తాడేపల్లి కార్యాలయంలో కూర్చుని బటన్ నొక్కినంత మాత్రాన సరిపోతుందా? లేక ఏదో ఒక జిల్లాకు వెళ్లి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినంత మాత్రాన ఒరిగేదుందా? వైఎస్సార్, చంద్రబాబుల కంటే సంక్షేమ పథకాలను ఎక్కువగా అమలు చేసినా జగన్ కు అంత మైలేజీ రాకపోవడానికి, పాజిటివిటీ జనంలో కనిపించకపోవడానికి కారణం జగన్ మాత్రమే. ఎవరినీ భాగస్వామ్యుల్ని చేయకపోవడం, అంతా తానే అయి వ్యవహరించడం, కూర్చున్న చోట నుంచి కదలకపోవడంతోనే మొన్నటి ఎన్నికల్లో ఘోర ఓటమి సంభవించిందన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలి. జనానికి దూరంగా ఉండాలనుకునే సీఎంను ఎవరు మాత్రం కోరుకుంటారన్న ప్రశ్నకు సమాధానం ఇప్పటికే దొరికి ఉంటుంది. చంద్రబాబు ఏడుపదుల వయసు దాటినా ఈరోజు ఉదయం ఆరు గంటలకే లబ్దిదారుల ఇంటికి వెళ్లి మరీ పింఛను ఇచ్చారంటే .. అది కేవలం ఆయనకే కాదు.. పార్టీకి, ప్రభుత్వానికి ఎంత పాజిటివ్ టాక్ వస్తుంది. ప్రజలకు కావాల్సింది కేవలం డబ్బులు బ్యాంకు ఖాతాల్లో బటన్ నొక్కి జమ చేయడమే కాదు.. వారికి స్వాంతన చెప్పే మాటలు ఎప్పటికప్పుడు చెప్పాలి. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో కూర్చుని మీడియాకు దూరంగా ఉండి కనీసం ఏం చేస్తున్నారో కూడా ప్రజలకు తెలియకపోతే వాళ్లు ఖచ్చితంగా విపక్షాలు చేసే విమర్శలు నమ్మక ఏమవుతుంది? అన్న విషయంఆలోచించాలి. చిన్న వయసులో వచ్చిన ముఖ్యమంత్రి పదవీకాలాన్ని ఎక్కువ సమయం తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికే పరిమితం చేయడం కూడా ఓటమికి ఒక కారణంగా ఖచ్చితంగా చెప్పాలి. అందుకే వైఎస్సార్, చంద్రబాబుల నుంచి పాలన ఎలా చేయాలన్న దానిపై ఇప్పటికైనా కొంత తెలుసుకుంటే.. భవిష్యత్ లో ఇలాంటి తప్పులు దొర్లవన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న మాట.

## అవమానం..అసహనం.. సీన్ కట్ చేస్తే-మంత్రిగా పార్థసారధి

విజయవాడ, జూలై 2, ధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నా అవమానాలు తప్పలేదు. ఐదేళ్లలో ఒకటి రెండు సార్లు తప్ప కనీసం ముఖ్యమంత్రిని కలిసే అవకాశం కూడా ఇవ్వలేదు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసినా, రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినా పెద్దగా ప్రాధాన్యత దక్కలేదు. చివరకు అవమానకర పరిస్థితుల్లో పార్టీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది.కృష్ణా జిల్లా పెనమలూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. నూజివీడు నుంచి పోటీ చేసి గెలిచి ఏకంగా మంత్రి కూడా అయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా పనిచేసిన పార్థసారథి 2014లో మచిలీపట్నం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2019లో పెనమలూరు నుంచి పోటీ చేసి గెలుపొందారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో సీనియర్ నాయకుడిగా ఉన్నా వైసీపీలో సారథికి అవమానాలు తప్పలేదు. 2014లో ఓటమి తర్వాత ఏపీ రాజధాని విజయవాడలో ఏర్పాటయ్యాక సుదీర్ఘ కాలం పార్టీ కార్యకలాపాలు సారథికి సంబంధించిన స్థలంలోనే సాగింది. విజయవాడ నగరం నడిబొడ్డున ఉన్న విశాలమైన స్థలంలో పార్థసారథికి వారసత్వంగా వచ్చిన భూమి ఉంది. ఆ స్థలాన్ని గతంలో వైఎస్ కుటుంబం నుంచి సారథి తండ్రి కేపీ రెడ్డయ్య యాదవ్ కొనుగోలు చేశారనే ప్రచారం కూడా ఉంది.విజయవాడ స్వరాజ్య మైదాన్ ఎదురుగా ఉన్నా దాదాపు రెండున్నర ఎకరాలకు పైబడిన స్థలం కోట్లాది రుపాయల ఖరీదు చేస్తుంది. ఈ స్థలం వ్యవహారంలోనే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి పార్థసారధికి మధ్య దూరం పెరిగినట్టు సన్నిహితులు చెబుతారు. 2014లో వైసీపీ ఓటమి పాలైన తర్వాత ఆ పార్టీ కార్యకలాపాలను ఏపీలో విజయవాడ కేంద్రంగా నడిపించాలని భావించినపుడు సారథి తన సొంత స్థలంలో తాత్కలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతించారు. 2019 ఎన్నికలకు ముందే దానిని తాడేపల్లికి తరలించారు.2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని సారథి భావించారు. ఆయనతో పాటు మంత్రులుగా పనిచేసిన బొత్స, పెద్దిరెడ్డి వంటి వారికి అవకాశం దక్కినా సారథికి మాత్రం ఆ ఛాన్స్ దక్కలేదు. మంత్రి వర్గ విస్తరణ సమయంలో సారథికి ప్రభుత్వ విప్ పదవి ఇస్తామని జగన్ హామీ ఇచ్చినా దానిని నిలబెట్టుకోలేదు.ఆ తర్వాత అనూహ్యంగా సారథికి తాడేపల్లిలో ఎంట్రీ కూడా నిలిచిపోయింది. దీనికి విజయవాడ ఎంజి రోడ్డులో ఉన్న స్థలమే కారణమని సన్నిహితులు చెబుతున్నారు. విజయవాడ స్థలాన్ని వైసీపీ కార్యాలయం కోసం ఇవ్వాలని కోరినా సారథి సుముఖత చూపకపోవడంతో ఆయన్ని కలిసేందుకు కూడా అనుమతించ లేదని తెలుస్తోంది. అదే సమయంలో జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం భూసేకరణలో అక్రమాలకు పాల్పడ్డారని విస్తృత ప్రచారం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీలకు స్థల సేకరణలో భారీగా అక్రమాలు జరిగినా, సారథికి వ్యతిరేకంగా మాత్రమే ప్రచారం జరిగింది.కోట్లాది రుపాయల విలువైన భూమిని దక్కించుకోడానికి తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేసినట్టు ప్రచారం జరిగింది. చివరకు ఎన్నికలకు ముందే పెనమలూరు టిక్కెట్ ఇచ్చేది లేదని తేల్చేయడంతో సారథి తన దారి తాను చూసుకున్నారు. కృష్ణాజిల్లా నూజివీడు నుంచి పోటీ చేసి గెలిచారు. అనూహ్యంగా మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. వైసీపీ మరోసారి టిక్కెట్ ఇచ్చినా గెలిచే అవకాశాలు ఉండేవి కాదు. జగన్ చేసిన ఉపకారంతో టీడీపీ నుంచి గెలిచి కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కించుకున్నారని సారథి వర్గం చెబుతోంది.

## మండలిలో ముందుకు ఎలా..

విజయవాడ, జూలై 2, ఏపీలో శాసనమండలిని రద్దు చేస్తారా? ఆ దిశగా చంద్రబాబు ప్రయత్నిస్తున్నారా? వైసిపి ఆధిపత్యాన్ని గండి కొట్టాలంటే అదే మార్గమా? లేకుంటే ఇబ్బందికర పరిణామాలు తప్పవా? కీలక బిల్లులకు మోక్షం రాదా? అందుకే రద్దు చేయడం ఉత్తమమని భావిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. రద్దు కంటే శాసనమండలిని అచేతన అవస్థలో పెట్టేందుకు ప్రయత్నిస్తారన్న టాక్ ప్రారంభమైంది.శాసనమండలిలో వైసీపీ ది స్పష్టమైన మెజారిటీ. 38 మంది వరకు ఎమ్మెల్సీలు వైసీపీకి ఉన్నారు. అందుకే జగన్ సైతం శాసనమండలిపై ధీమాతో ఉన్నారు. శాసనసభలో సంఖ్యా బలం లేకపోయినా.. శాసనమండలిలో అధికార పార్టీకి చెక్ చెప్పొచ్చని భావిస్తున్నారు. అందుకే ఓటమి ఎదురైన తర్వాత ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారితోనే రాజకీయం నడపాలని స్ట్రాంగ్ గా డిసైడ్ అయ్యారు. అసెంబ్లీలో మనం లేకున్నా.. మండలిలో మనోళ్లే ఉంటారని.. వారే చూసుకుంటారని కూడా ఆయన వ్యాఖ్యానించారు. అంటే అసెంబ్లీలో దక్కని అధికారాన్ని.. పరోక్షంగా మండలిలో వినియోగించుకునేందుకు వైసిపి ప్రయత్నిస్తుందన్నమాట.2019 ఎన్నికల్లో 151 స్థానాలతో విజయం సాధించింది వైసిపి. కానీ శాసనమండలిలో మాత్రం ఆ పార్టీకి ప్రాతినిధ్యం అంతంత మాత్రమే. దీంతో కీలక బిల్లులను అప్పట్లో అడ్డుకోగలిగింది టిడిపి. అందుకే ఏకంగా మండలిని రద్దు చేసేందుకు నిర్ణయించారు జగన్. కానీ కేంద్రం అనుమతించకపోవడంతో ఆ నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు అదే శాసనమండలిలో వైసిపి ప్రాతినిధ్యం పెరిగింది. శాసనసభలో అంతులేని మెజారిటీతో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమికి శాసనమండలిలో తగినంత ప్రాతినిధ్యం లేదు. కీలక బిల్లులుగా భావిస్తున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అమరావతి నిర్మాణానికి సంబంధించిన మరికొన్ని బిల్లులు, ఆర్ ఫైవ్ జోన్లో పేదలకు ఇచ్చిన ఇళ్ళను కూడా రద్దు చేయడం..వంటి బిల్లులు తీసుకొచ్చే అవకాశం ఉంది. కానీ శాసనమండలిలో వీటికి బ్రేక్ పడనుంది. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి బిల్లును ఇక్కడ అడ్డుకునేందుకు అవకాశం మెండుగా కనిపిస్తోంది. అందుకే మండలిని రద్దు చేయాలన్న వాదన వినిపిస్తోంది. కూటమిలో సైతం బలమైన చర్చ సాగుతోంది. కానీ వచ్చే మూడేళ్లలో శాసనమండలిలో వైసిపి సంఖ్యాబలం తగ్గుతుంది. కూటమి సంఖ్యా బలం పెరుగుతుంది. అందుకే మండలిని రద్దు చేయడం కంటే.. సుప్త చేతనావస్థలో ఉంచేందుకు చూడాలని భావిస్తోంది. దీనిపై న్యాయ నిపుణుల సలహాలను చంద్రబాబు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరి కొద్ది రోజుల్లో శాసనమండలిపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## వైసీపీ అధినేత జగన్ నెక్ట్స్ ప్లాన్ ఏంటి?



విజయవాడ, జూలై 2, వైసీపీ అధినేత జగన్ నెక్ట్స్ ప్లాన్ ఏంటి? ప్రతిపక్ష హోదా ఇచ్చేది లేదని టీడీపీ చెప్పడంతో ఆయన అసెంబ్లీకి వస్తారా? నేతలకు ఎలాంటి సూచనలు ఇవ్వబోతున్నారు? ఇవే ప్రశ్నలు ఫ్యాన్ పార్టీ కార్యకర్తలను వెంటాడుతున్నాయి.ఏపీ మాజీ సీఎం జగన్ మంగళవారం బెంగుళూరు నుంచి నేరుగా విజయవాడకు వచ్చారు. ఎయిర్‌పోర్టు నుంచి తాడేపల్లికి చేరుకోనున్నారు. అధినేత రావడడంతో గన్నవరం ఎయిర్ పోర్టులో భారీగా స్వాగతం పలికారు. జూన్ 22న తాడేపల్లి నుంచి పులివెందులకు వెళ్లారు జగన్. మూడురోజులు ప్రజలు, నాయకులతో సమావేశమయ్యారు. 24న సతీసమేతంగా బెంగళూరుకు వెళ్లారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న పరిణామాలను క్షుణ్ణంగా గమనించారు జగన్. అధికారులను మార్చివేయడం, వైసీపీకి తొత్తుగా వ్యవహరించిన అధికారులకు పోస్టింగ్ ఇవ్వకుండా దూరంగా పెట్టారు. ఈ క్రమంలో జగన్‌కు ఆయన వేగులు ఈ సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇంకో వైపు ప్రస్తుతం జగన్‌కు ఉన్న సెక్యూరిటీని కుదించాలనే ఆలోచన చేస్తోంది టీడీపీ సర్కార్. ఎక్కడికి వెళ్లినా భద్రత కోసం చట్టం తెచ్చుకున్నారాయన. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆ చట్టానికి మార్పులు చేయాలని భావిస్తోంది టీడీపీ ప్రభుత్వం.ఎన్నికల్లో ఓడిపోయిన వైసీపీ నేతలు జనసేన, బీజేపీ, కాంగ్రెస్ ముఖ్యనేతలతో టచ్‌లోకి వెళ్లారు. మంతనాలు కూడా సాగించారు. దీనిపై జగన్ వద్ద రిపోర్టు ఉన్నట్లు తెలుస్తోంది. మంగళవారం తాడేపల్లి వచ్చాక నేతలతో మీటింగ్ పెట్టాలని ఆలోచన చేస్తున్నారట జగన్. రానివారు పార్టీకి దూరం అవుతారనే భావిస్తున్నారట.జగన్ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నప్పటీ, మరో ఆరునెలలు వాయిదా వేసుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎందుకంటే కొత్త ప్రభుత్వం ఇప్పుడే రావడంతో అప్పుడే ప్రజల్లోకి వెళ్లడం కరెక్టు కాదని అంటున్నారు. ఏడాది తర్వాత వెళ్తే.. టీడీపీ స్కీమ్‌ల వ్యవహారాన్ని బయటపెట్టవచ్చని అంటున్నారు. ఈ లెక్కన ఓపెన్‌గా టీడీపీ ప్రభుత్వంపై స్టేట్‌మెంట్ చేయకుండా లీ ద్వారా రియాక్ట్ అయితే బెటరన్నది ఆ పార్టీ అంతర్గత సమాచారం.

## ఇంకా ప్రజల వద్దే రూ.7581 కోట్లు

ముంబై, జూలై 2, చెలామణి నుంచి తొలగించిన రూ.2000 నోట్లలో 97.87 శాతం తిరిగి బ్యాంకులకు చేరినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. అయితే రూ.7,581 కోట్ల విలువైన నోట్లు ఇప్పటికీ ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ తన డేటాలో వెల్లడించింది. 2023 మే 19న చలామణిలో ఉన్న రూ. 2000 నోట్లను ఉపసంహరించుకోవాలని ఆర్‌బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 డినామినేషన్ బ్యాంకు నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లు. జూన్ 28, 2024న వ్యాపారం ముగిసే సమయానికి రూ.7,581 కోట్లకు తగ్గిందిరూ.2000 నోట్లలో 97.87 శాతం జూన్ 28, 2024 నాటికి బ్యాంకులకు తిరిగి వచ్చినట్లు సెంట్రల్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో మార్పిడి సౌకర్యం అందుబాటులో ఉంది. మే 19, 2023 నుండి, రూ. 2000 బ్యాంకు నోట్లను మార్చుకునే సదుపాయం కూడా రిజర్వ్ బ్యాంక్ 19 ఇష్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉంది.అక్టోబర్ 7, 2023 గడువు ముగిసిన తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఇష్యూ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి రూ. 2000 నోట్లను వారి బ్యాంక్ ఖాతాలలో డిపాజిట్ చేయడానికి స్వీకరిస్తున్నాయి.

## పోలవరాన్ని పరిశీలిస్తున్న అంతర్జాతీయ నిపుణులు

ఏలూరు,జూలై 2,ఏపీలోని పోలవరం ప్రాజెక్టును అంతర్జాతీయ జలవనరుల నిపుణులు విజిట్ చేయనున్నారు. ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్న నిపుణులు.. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోలవరం ప్రాజెక్టుపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టింది. పోలవరం ప్రాజెక్టుపై ఏర్పడిన అనిశ్చితి పరిస్థితులు తొలగించేందుకు అంతర్జాతీయ నిపుణులను రంగంలోకి దించింది కేంద్రప్రభుత్వం. డిజైన్ రూపొందించేందుకు అంతర్జాతీయ స్థాయి డిజైన్ ఏజెన్సీ అఫ్రి సాయం తీసుకుంది.దీనికితోడు అమెరికాకు చెందిన డేవిడ్, గియాస్ ఫ్రాంకో డి సిస్కో, కెనడాకు చెందిన రిచర్డ్ బోన్నెల్లీ, సీస్ హించ్ బెర్గర్ వంటి నిపుణులు ఢిల్లీకి చేరుకున్నారు. పోలవరానికి ఎదురైన సవాళ్లపై వీరు అధ్యయనం చేయనున్నారు. అంతర్జాతీయ డ్యామ్ భద్రత నైపుణ్యం, సివిల్ ఇంజనీరింగ్, హైడ్రాలిక్ నిర్మాణాలు, స్ట్రక్చరర్ ఇంజనీరింగ్, జియో టెక్నాలజీ విభాగాల్లో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం చెందిన వ్యక్తులు కావడంతో వీరిని ఎంపిక చేసింది కేంద్ర జలవనరుల సంఘం.ఢిల్లీలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులు, కేంద్ర జల వనరుల సంఘం నిపుణులు, సీఎస్ఎం ఆర్ఎస్ సంస్థ, మెఘా కంపెనీ, అంతర్జాతీయ డిజైన్ సంస్థ అఫ్రి వంటి ప్రతినిధులతో భేటీ నిర్వహించ నున్నారు. శక్తి సామర్థ్యాలున్న ఏజెన్సీలతో నిపుణులు చర్చించనున్నారు. దీని ప్రకారం ఎక్కడ డ్యామేజ్ జరిగింది? ఏడాదిలో ప్రాజెక్టుకు వచ్చే నీరెంత? ప్రాజెక్టు విస్తీర్ణత ఎంత? ఇప్పటివరకు ఎంతశాతం పూర్తి అయ్యింది? ఒకవేళ ఏమైనా రీడిజైన్ చేస్తే దానికి ఆల్టర్నేటివ్ ఏంటి అన్నదానిపై చర్చించనున్నారుఇక్కడ నిర్మాణ సంస్థ చెప్పిన డీటేల్స్ పరిశీలించిన తర్వాత కేంద్ర జలవనరుల సంఘం అధికారులతో చర్చించనున్నారు. ఆ తర్వాత మరో రెండురోజులపాటు పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. ఏపీలోని పోలవరం ప్రాజెక్టులోని ఎగువ కాఫర్ డ్యామ్ నుంచి వీరి అంచెలంచెలుగా ప్రాజెక్టును పరిశీలించనున్నారు. ప్రాజెక్టు మొదలుపెట్టిన నుంచి ఇప్పటివరకు ఇచ్చిన రిపోర్టులను స్టడీ చేయనున్నారు అంతర్జాతీయ నిపుణులు.దీని తర్వాత డీటేల్స్‌ను కేంద్రానికి ఇవ్వనున్నారు. ఎంత మేరా ఖర్చు జరుగుతుంది. ఎన్నిరోజుల్లో పూర్తి చేయాలనేది అన్ని డీటేల్స్‌తో కలిసి రిపోర్టు ఇవ్వనున్నారు. నివేదికను ఈ ఏడాది డిసెంబర్ చివరకు ఇస్తారని నేతలు చెబుతున్నమాట.

## తిరుమలలో విచ్చలవిడిగా అధికార దుర్వినియోగం

తిరుమల, జూలై 2, ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నిర్ణయాలను వేగంగా అమలు చేస్తోంది. అటు వైసీపీ సర్కార్ హయాంలో తీసుకున్న నిర్ణయాలను సైతం పునః సమీక్షిస్తోంది. ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం పై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అక్కడ నుంచే చంద్రబాబు ప్రక్షాళన ప్రారంభించారు. సమర్థవంతమైన అధికారిగా పేరు ఉన్న శ్యామలరావును ఈవోగా నియమించారు. దీంతో ఆయన భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. గత ఐదేళ్లుగా జరిగిన అవకతవకలపై సైతం ఫోకస్ పెట్టారు. వైసిపి మంత్రుల సిఫారసు లేఖలతో భారీగా విఐపి బ్రేక్ దర్శనాలు పొందిన ఘటనలు తాజాగా వెలుగు చూస్తుండడం విశేషం.సాధారణంగా తిరుపతిలో వివిఐపి దర్శనాలకు ప్రత్యేక అవకాశం ఇస్తారు. ముఖ్యంగా మంత్రుల సిఫార్సు లేఖలకు ప్రాధాన్యమిస్తారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా నుంచి మంత్రులుగా పనిచేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా అనుచర వర్గానికి బ్రేక్ దర్శనం కోసం ఇచ్చిన లేఖలు ప్రస్తుతం బయటకు వచ్చాయి. మంత్రిగా ఉన్న సమయంలో పెద్దిరెడ్డి ఈ ఏడాది ఫిబ్రవరి 12న నాలుగు తోమాల సేవ, ఆరు ప్రోటోకాల్ దర్శనాలు, 12 మందికి కళ్యాణోత్సవం, 52 మందికి విఐపి బ్రేక్ దర్శనాలు, 74 మందికి ఆర్జిత సేవ, బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖ ఇచ్చినట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఆర్కే రోజా ఏపీఐఐసీ చైర్మన్ గా ఉన్నప్పుడు 2021 నవంబర్ 30న కనీసం భక్తుల పేర్లు లేకుండా 20 మందికి బ్రేక్ దర్శనాలు కేటాయించాలని లేఖ రాశారు. వీరి తరహాలోనే చిత్తూరు జిల్లాకు చెందిన నాటి డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తో పాటు కీలక నేతలు రోజుకు పదుల సంఖ్యలో విఐపి బ్రేక్ దర్శనం, ఆర్జిత సేవా టిక్కెట్లు పొందినట్లు విమర్శలు ఉన్నాయి.వైసిపి హయాంలో మంత్రులతో పాటు ఎంపీలు స్వామి వారి దర్శనానికి క్యూ కట్టేవారు. భక్తితో చేస్తే అది సమ్మతమే. కానీ అధికార దర్పంతో సామాన్య భక్తులకు ఇబ్బందులు కలిగించేలా.. స్వామి వారి దర్శనానికి పోటీ పడటం మాత్రం విమర్శలకు తావిచ్చింది. ముఖ్యంగా వైసిపి హయాంలో మంత్రులు రోజా, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, నారాయణస్వామి, మేరుగ నాగార్జున, కారుమూరి నాగేశ్వరరావు, నాటి ఎంపీలు ఎంవివి సత్యనారాయణ, గోరంట్ల మాధవ్, బెల్లం చంద్రశేఖర్ వంటి వారు తరచూ పెద్ద ఎత్తున అనుచరులతో వచ్చేవారిని టీటీడీ వర్గాలు చెబుతున్నాయి. 2022 ఆగస్టులో అయితే మంత్రి ఉషశ్రీ చరణ్ ఒకేసారి 50 మందితో శ్రీవారిని దర్శించుకున్నారు. అదే రోజు 10సుప్రభాత సేవ టికెట్లు కూడా పొందారు.అదే నెల 18న మంత్రి రోజా 30 మందితో విఐపి బ్రేక్ దర్శనం చేసుకున్నారు.ఇలా సామాన్య భక్తులకు ఇక్కట్లు కలిగిస్తూ వైసిపి మంత్రులు, ఎంపీలు తమ అధికారాన్ని దుర్వినియోగం చేశారు. ప్రస్తుతం ఇవే అంశాలు బయటపడుతుండడంతో వైరల్ అవుతున్నాయి

## తాడేపల్లిలో జగన్ నివాసం దగ్గర అడ్డంకులు తొలగింపు

తాడేపల్లి,రాష్ట్రంలో . ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక జగన్ నివాసం మార్గంలోని అడ్డంకులను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారు. జగన్ ప్రస్తుతం ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి కావడంతో ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన భద్రత టెంట్లను సోమవారం రాత్రి తొలగించారు, ఆయన నివాసానికి వెళ్లే నాలుగు లైన్ల రహదారిలో గతంలో అత్యంత ఆధునిక సామగ్రితో భద్రతా ఏర్పాటు చేశారు. ఇప్పుడు జగన్ నివాసానికి వెళ్లే నాలుగు లైన్ల రహదారిలో రాకపోకలు మరింత సుగమమయ్యేలా చర్యలు చేపట్టారు. వాహనాలను నిలిపి వేయకుండా వెళ్తే కట్టడి చేసే టైర్ కిల్లర్లు (మేకులతో కూడిన బారికేడ్లు), హైడ్రాలిక్ బుల్లెట్లను క్రేన్ సాయంతో తీసివేశారు. ఇవన్నీ విద్యుత్తో పని చేస్తాయి. వీటితో పాటు రోడ్డుపై వేసిన రెయిన్ ప్రూఫ్ టెంట్లు, ఆంధ్రరత్న పంపింగ్ స్కీం వైపున ఉన్న పోలీసు చెక్ పోస్టును సైతం ఎత్తివేశారు. తొలగించిన సామగ్రిని లారీలో తరలించారు. రహదారి వెంట కంటైనర్లు మాత్రం అలాగే ఉన్నాయి.ఇంతకు ముందే నాలుగు లేన్ల రహదారి మంగళగిరి - తాడేపల్లి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.

# గిరిప్రదక్షిణ కోసం భారీ ఏర్పాట్లు

విశాఖపట్టణం, జూలై 2, జులై నెలలో ఆషాఢ పౌర్ణమి రోజున సింహాచలంలో గిరి ప్రదక్షిణను వైభవంగా నిర్వహించనున్నారు. సింహాచలంలో సింహాద్రి అప్పన్నగా పిలిచే శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కొండ చుట్టూ 32 కిలో మీటర్ల మేర లక్షలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో కాలి నడకన చేరుకుంటారు.గిరి ప్రదక్షిణ కోసం సింహాచలం దేవస్థానం ఏర్పాట్లు చేస్తుంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేస్తుంది. జులై 20వ తేదీన సాయంత్రం 4.00 గంటలకు కొండ దిగువన తొలిపావంచా (కొండ ఎక్కే మొదటి మెట్టు) వద్ద నుంచి పుష్ప రథం ప్రారంభం అవుతుంది. జులై 21న తుది విడత చందన సమర్పణ జరుగుతుంది. భక్తుల రద్దీ దృష్ట్యా జులై 20న రాత్రి 10.00 గంటల వరకు సింహాద్రి అప్పన్న దర్శనానికి భక్తులకు అనుమతి ఉంటుంది. జులై 21న విజయోత్సవం పురస్కరించుకొని సాయంత్రం 4.00 గంటల వరకే శ్రీవరాహ లక్ష్మీనరసింహం దర్శనం ఉంటుంది.గిరి ప్రదక్షిణ ప్రారంభోత్సవానికి ముందు ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ కార్యక్రమాన్ని ధర్మకర్త, ఆలయ కార్యనిర్వహణాధికారి కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి లాంఛనంగా ప్రారంభిస్తారు. ప్రారంభ కార్యక్రమాలు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు జరుగుతాయి. వివిధ కార్యక్రమాల అనంతరం సాయంత్రం 4.00 గంటలకు శ్రీవరాహ లక్ష్మీనరసింహ దేవుని రథం లాగడంతో గిరి ప్రదక్షిణ ప్రారంభం అవుతుంది. కొంత మంది భక్తులు ఈ ప్రక్రియలో పాల్గొనేందుకు వేచి ఉంటారు. రథంతో పాటు నడిచి గిరి ప్రదక్షిణను పూర్తి చేస్తారు. అక్కడ నుంచి మెట్ల మార్గంలో సింహగిరి చేరుకుని స్వామివారిని దర్శించుకుంటారు. భక్తులంతా పాదాల కొండ దగ్గర ఉన్న విగ్రహం వద్ద కొబ్బరికాయ కొట్టి తమ ప్రదక్షిణ ప్రారంభిస్తారు. రథం ముందు చాలా మంది వాలంటీర్లు నృత్యం చేస్తారు.గిరి



ప్రదక్షిణ రోజున పుష్ప రథం యాత్ర వెనుక లక్షలాది మంది ప్రజలు నడుస్తారు. 32 కిలో మీటర్ల మేర జరిగే ఈ ప్రదక్షిణ విశాఖపట్నం ప్రధాన ప్రాంతాల్లో సాగుతోంది. ఈ గిరి ప్రదక్షిణలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, కర్ణాటక, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి పాల్గొంటారు. గిరి ప్రదక్షిణ సింహాచలం కొండ పాదాల వద్ద ప్రారంభం అవుతుంది. అక్కడ నుంచి జైలు రోడ్డు మీదుగా అడవివరం, ఆరిలోవ, హనుమంతవాక, జోడుగుళ్ల పాలెం బీచ్, మాధవధార, ఎన్ఏడీ జంక్షన్, గోపాలపట్నం మీదుగా తిరిగి సింహాచలం ఆలయానికి చేరుకుంటుంది. అయితే పుష్ప రథం యాత్ర రూట్ కూడా దాదాపుగా అదే ఉంటుంది. అయితే కాలినడక గిరి ప్రదక్షిణ మార్గానికి, రథం మార్గానికి చిన్న తేడా ఉంటుంది. బీచ్ రోడ్డు వైపు రథం వెళ్లదు. అయితే సింహాచలం కొండ పాదాల నుంచి జైలు రోడ్డు మీదుగా అడవివరం, ఆరిలోవ, హనుమంతవాక నుంచి జాతీయ రహదారి (ఎన్‌హెచ్) 5 మీదుగా ఎన్‌డీఏ జంక్షన్, గోపాలపట్నం నుంచి తిరిగి సింహాచలం చేరుకుంటుంది.

రథం వెంట ఉండే మొదటి బ్యాచ్ మాత్రం, రథం వెళ్లే మార్గం వైపే వెళుతుంది. అయితే ఆ తరువాత మార్గనిర్దేశం చేసేవారు ఎవరు ఉండకపోవడంతో జనాలు రద్దీ భారీగా పెరగడంతో అప్పుడు రూటు మారిపోయి, బీచ్ రోడ్డు వైపు వెళ్తుంది.భక్తుల సౌకర్యార్థం సింహాచలం కొండ చుట్టూ 30 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తారు. 275 మొబైల్ టాయిలెట్స్, కొండ చుట్టూ విద్యుత్ దీపాలు అలంకరణ, మంచినీటి సదుపాయం, సామియానాలు, పెండళ్లు, కుర్చీల ఏర్పాటు, వైద్య శిబిరాలు, పారిశుధ్యం, పోలీసు భద్రత, జోడిగుళ్లపాలెం బీచ్ వద్ద గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచడం వంటి ఏర్పాట్లు చేస్తారు. అలాగే స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా తమ సేవలను అందిస్తాయి. పులిహార, పెరుగు అన్నం మార్గమధ్యలో స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తాయి. మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు, టీ తదితర పానీయాలు కూడా అందజేస్తారు. అలాగే కాళ్ల నొప్పులు రాకుండా మూలిక నూనె రాస్తారుగిరి ప్రదక్షిణ సందర్భంగా జులై 20, 21వ తేదీల్లో ఆర్జిత సేవలన్నీ రద్దు చేశారు. జులై 20న ఉదయం గిరి ప్రదక్షిణ ప్రారంభించి, రాత్రికే తిరిగి సింహాచలం చేరుకునే భక్తుల సౌకర్యార్థం ఆ రోజు రాత్రి 10.00 గంటలకు వరకు దర్శనాలు అందిస్తారు. అలాగే 21న తెల్లవారుజాము నుంచి సాయంత్రం 4 గంటల వరకు దర్శనాలు ఉంటాయి. స్వామివారి ఆర్జిత సేవలు మాత్రం ఉండవని సింహాచలం దేవస్థానం స్థానాచార్యులు టీపీ రాజగోపాల్ తెలిపారుజులై 20న ఆషాడ పౌర్ణమి పురస్కరించుకొని సింహాచలం కొండ చుట్టూ జరిగిన గిరి ప్రదక్షిణలో ఏర్పాట్లకు సంబంధించి సింహాచలం దేవస్థానం ఈవో సిగాల శ్రీనివాసమూర్తి సమీక్షించారు. దేవస్థాన వైదికులు, ఇంజినీరింగ్ అధికారులు, వివిధ విభాగాల అధికారులతో చర్చించారు. జీవీఎంసీ, పోలీస్, మెడికల్ తదితర విభాగాల అధికారులకు లేఖలు రాయాలని అధికారులను ఈవో ఆదేశించారు.

## మండలిలో పెరగనున్న ఎన్డీయే బలం

విజయవాడ, జూలై 2, (న్యూస్ పల్స్)ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు అయ్యారు. టీడీపీ నుంచి సీ రామచంద్రయ్య పేరును ప్రస్తావించగా, జనసేన నుంచి హరిప్రసాద్ ఎంపికయ్యారు. ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థులను ఖరారు చేసింది ఎన్డీఏ సర్కారు. ఎమ్మెల్యే కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనుండగా.. ఇప్పటికే ఎన్నికల నోటిఫికేషన్ సైతం విడుదల అయ్యింది. జూలై 12న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్డీఏ అభ్యర్థులను ఖరారు చేసింది. ఒక స్థానాన్ని టీడీపీకి.. మరో స్థానాన్ని జనసేనకు కేటాయించింది. టీడీపీ నుంచి కడప జిల్లాకు చెందిన సీనియర్ పొలిటీషియన్, మాజీ ఎమ్మెల్సీ సీ రామచంద్రయ్య పేరు ఖరారు కాగా.. మరోవైపు జనసేన పార్టీ నుంచి ఆపార్టీఅధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ పేరు ఖరారు చేశారు. ఇవాళ వీళ్లిద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయనున్నారు.వెనుకబడిన ప్రాంతంగా పిలువబడే రాయలసీమ నుంచి బలిజసామాజిక వర్గానికి చెందిన నేతగా, సి. రామచంద్రయ్య టీడీపీలో సుదీర్ఘ కాలంగా మంత్రిగా, ఎంపీగా పొలిట్ బ్యూరో సభ్యుడిగా పని చేశారు. తర్వాత చిరంజీవి ప్రజారాజ్యం, కాంగ్రెస్ పార్టీలోనూ ఎమ్మెల్సీగా పని చేశాడు. 2018లో వైసీపీలో చేరి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2023 డిసెంబర్?లో వైసీపీకి గుడ్ బై చెప్పి అప్పటి ప్రతిపక్షనేతగా ఉన్న చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో అనర్హత వేటు వేశారు శాసన మండలి చైర్మన్. ఈక్రమంలో ఉప ఎన్నికలు అనివార్యం అయ్యాయి. జనసేన పార్టీ అభ్యర్థి పి. హరి ప్రసాద్ జర్నలిస్టుగా పని చేశారు. పవన్ కల్యాణ్ జనసేన పార్టీ ఆవిర్భావం తర్వాత జనసేన పార్టీ మీడియా హెడ్‌గా, పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శిగా పార్టీకి సేవలు అందిస్తున్నారు. ఇక అసెంబ్లీలో బలబలాలను పరిశీలిస్తే ఈ రెండు స్థానాలు కూటమి ఖాతాలోకే వెళ్లే అవకాశం ఉంది. వైసీపీకి కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్న నేపథ్యంలో పోటీలో ఉండే అవకాశమే లేకుండా పోయింది. ఈ క్రమంలో ఈ రెండు స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే శాశనమండలిలో మెజార్టీ సీట్లు ఉన్న వైసీపీని ఎదుర్కోవడానికి ఎన్డీయే ప్రభుత్వానికి అదనంగా రెండు సీట్లతో బలం పెరగనుంది.

## చంద్రబాబు ఇంటి స్థలం కొలవడానికి లంచం..

### డిప్యూటీ సర్వేయర్ సస్పెన్షన్

కుప్పం,కుప్పంలో సీఎం చంద్రబాబు కు చెందిన స్థలాన్ని కొలవడానికి లంచం తీసుకున్న డిప్యూటీ సర్వేయర్ ను అధికారులు సస్పెండ్ చేసారు. చంద్రబాబు రాష్ట్రంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ శివపురం వద్ద ఓ స్థలాన్ని కొన్నారు. ఆ స్థలం జాతీయ రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ భూమి. ఆ స్థలంలో గృహ నిర్మాణం చేసేందుకు టీడీపీ నేతలు వ్యవసాయ భూమిని భూ వినియోగ మార్పిడికి దరఖాస్తు ఇచ్చారు. ఆ స్థలాన్ని సబ్ డివిజన్ చేయాలని కోరాగా, డిప్యూటీ సర్వేయర్ సద్దాం హుస్సెన్ రూ. 1.80 లక్షల లంచం ఇవ్వాలని కోరారు. తప్పని సరి పరిస్థితుల్లో ఆ లంచం మొత్తం అందించడంతోనే ఆ పనులు ముందుకు కదిలాయి.గత నెల 25, 26 తేదీల్లో సీఎం చంద్రబాబు కుప్పానికి వచ్చినప్పుడు ఆయన బస చేసిన ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద స్థానిక నేతల మధ్య ఈ విషయం చర్చకు రాగా.. కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆరా తీశారు. దాంతో ఈ లంచం బాగోతం వెలుగులోకి వచ్చింది. సర్వే శాఖ ఏడీ గౌస్ భాషాతో శాఖాపరమైన విచారణ చేయించడంతో లంచం తీసుకున్న మాట నిజమే అని తెలిసింది. భూ సర్వే కోసం సద్దాం హుస్సేన్ రూ. లక్ష డిమాండ్ గత నెలలో శాంతిపురానికి చెందిన ఓ రైతు కూడా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి.. అది కూడా నిజమే అని అధికారులు తేల్చారు. ఈ అంశాలపై సాయంత్రానికల్లా నివేదిక ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ ఏడీని ఆదేశించారు. దాంతో డిప్యూటీ సర్వేయర్ సద్దాం హుస్సెన్ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి

### కేసు పక్కన పెట్టి మందు బాబులతోకలిసి చిందులేసిన ఒంగోలు ఎస్ ఐ

ఒంగోలు,ముండ్లమూరు మండలం శంకరాపురంలో ఇటీవల రాజకీయ వివాదం తలెత్తింది. ఓ పార్టీలోని రెండు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఈ ఘటనలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మరో వర్గానికి చెందిన వారిపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ పరిస్థితులతో ఆ గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. అక్కడ విధులకు ఏఎస్సై వెంకటేశ్వర్లును అధికారులు కేటాయించారు. విధి నిర్వహణను విస్మరించిన ఆయన గ్రామ శివారులోకి వెళ్లి మందుబాబులతో కలిసి సందడి చేశారు.

# వసూళ్ల రాణి...

గుంటూరు, జూలై 2, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట నియోజకవర్గం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారుతోంది. మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ఐదేళ్లు మంత్రిగా కొనసాగి సీనియర్లకు కూడా షాక్ ఇచ్చారు విడదల రజినీ. అధికారం అండతో మాజీ మంత్రి నియోజకవర్గంలో ప్రజలను ఏ రకంగా ఇబ్బందులు పెట్టారోనని ఒక్కో ఘటన వెలుగులోకి వస్తున్నాయి. ప్రజాప్రతినిధి అనే విషయం మర్చిపోయి తన అనుచరులు తన కుటుంబీకులతో రాచరికపు పరిపాలన సాగించిందని స్వయంగా నియోజకవర్గ ప్రజలే చెప్పటం ఇప్పుడు అందరిని నోటిన వేలు వేసుకునేలా చేస్తుంది. రజినీతో పాటు.. ఆమె మరిది గోపి, పీఏ రామకృష్ణ ఆగడాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి.ముందుగా రజినీపై.. పసుమర్రు రైతులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. జగనన్న కాలనీ భూముల్లో ఆమె భారీ స్కామ్‌కు పాల్పడినట్లు వారు తెలిపారు. జగనన్న కాలనీ పేరుతో రైతుల నుంచి 200 ఎకరాల భూ సేకరణ చేశారని ఆరోపించారు. భూ సేకరణలో తమ వద్ద కొన్న ప్రతి ఎకరానికి రెండున్నర లక్షలు చొప్పున విడుదల రజని టీమ్ లంచం తీసుకున్నారని ఆరోపించారు. రజినీ కాజేసిన డబ్బులను రికవరీ చేయాలని వారు కంప్లైట్ లో కోరారు. అలానే బాధితులంతా కలసి.. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కలిసి.. రజినిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం కూడా అందజేశారు.ఊహించని రీతిలో రైతులు ఒక్కసారిగా ఎదురుతిరగడంతో.. తమ తప్పులు సరిదిద్దుకున్నారు రజినీ. పసుమర్రు రైతుల నుంచి తీసుకున్న భూములకు మొత్తం 32 మంది రైతులకి ఒక కోటి 16 లక్షల రూపాయలను మధ్యవర్తుల ద్వారా విడుదల రజనీ ఫ్యామిలీ చెల్లించినట్లు తెలుస్తోంది. కేసులకే భయపడే విడదల రజనీ డబ్బులు ఇచ్చేరని బాధిత రైతులు అంటున్నారు. అయితే తిరిగి ఇచ్చిన డబ్బులో కూడా కొందరు చేతివాటం చూపారని.. మిగతా డబ్బును కూడా ఇప్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు.పసుమర్రు రైతులను ఆదర్శంగా తీసుకున్న గుదేవారిపాలెం రైతులు సైతం ప్రస్తుతం రజనీపైన ఫిర్యాదుకు సిద్ధమయ్యారు. జగనన్న కాలనీ కోసం తీసుకున్న తమ భూములకు పరిహారంగా ఇచ్చే డబ్బుల్లో కూడా కమిషన్ రూపంలో నాలుగు లక్షల వసూలు చేశారంటూ గోడు వెళ్లబోసుకున్నారు. అందుకు గాను రజనీ పీఏ రామకృష్ణకు మధ్యవర్తిగా శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి వ్యవహరించినట్టు బాధితులు చెబుతున్నారు. మరోవైపు టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు వద్దకు రజినీ బాధితులు క్యూ కడుతున్నారు. చిలకలూరిపేట టౌన్ లో స్థలాన్ని ఆక్రమించారంటూ మరో బాధితుడు కూడా ఎంపీకి ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. అలానే పట్టణ పరిధిలో పెట్రోల్ బ్యాంక్ ఉన్న స్థలాన్ని ఆక్రమించి బెదిరింపులకు పాల్పడుతున్నారని విడదల గోపీనాథ్ పై ఫిర్యాదు చేయడం కలకలంగా మారింది.పోలీసు వ్యవస్థల్ని సైతం చిన్నాభిన్నం చేయటమే కాకుండా ప్రజలకు రక్షణగా ఉండాల్సిన వారిని.. తమకు రక్షకులుగా మార్చుకొని పరిపాలన సాగించారని ప్రజలు వాపోతున్నారు. నియోజవర్గంలో బిజినెస్ చేయాలంటే ప్రభుత్వానికి చెల్లించే టాక్స్ కాకుండా విడుదల రజిని కుటుంబానికి సంబంధించి గాని విడుదల రజిని చుట్టూ ఉండే అంగరక్షకులకైనా ముడుపులు చెల్లించాలని అంటున్నారు. ఇందుకు యడ్లపాడులోని లక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ ఘటనే ఉదాహరణగా నిలుస్తోంది.

2010 నుంచి లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ నడుస్తోండగా.. వ్యాపారాన్ని నడిపించుకోవడానికి డబ్బులు వసూలు చేశారంటూ నరసరావుపేట డీఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. స్టోన్ క్రషర్ కొనసాగాలంటే 5 కోట్లు ఇవ్వాల్సిందేనని రజని పీఏ రామకృష్ణ హెచ్చరించగా.. అంత ఇవ్వలేమంటూ చెప్పగా.. డబ్బులు ఇవ్వకపోతే అంతు చూస్తామంటూ బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.అంతటితో ఆగకుండా స్టోన్ క్రషర్‌ను పరిశీలించడానికి వచ్చిన అప్పటి విజిలెన్స్ ఎస్పీ జాషువా.. అవకతవకలు జరిగాయని రూ.50 కోట్లు కట్టాలంటూ బెదిరించారని అంటున్నారు. ఇక విడదల రజని పీఏను కలిసి సెటిల్మెంట్ చేయమని కోరగా.. రూ.5 కోట్లు ఇస్తేనే కేసు మాఫీ చేస్తామని చెప్పారని.. బాధితులు వాపోయారు. అయితే తమకు డబ్బులే కావాలంటూ రామకృష్ణ పట్టుబట్టడంతో.. కొంత టైమ్ కావాలంటూ వచ్చేశామని తెలిపారు. ఆ తర్వాత విడుదల రజని మరిది విడదల గోపిని ఆశ్రయిస్తే.. రజనికీ రూ.2 కోట్లు, జాషువా కు రూ.10 లక్షలు, తనకు రూ.10 లక్షలు ఇచ్చేలా డీల్ సెట్ చేసినట్టు బాధితులు చెబుతున్నారు. ఏప్రిల్ 4, 2021న గోపికి డబ్బులు అందించామంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు బాధితులు.ఎమ్మెల్యేగా తనకున్నటువంటి పవర్స్ ని నియోజకవర్గ అభివృద్ధికి కాకుండా తాను రాజకీయంగా ఎదగటానికి మాత్రమే రజినీ ఉపయోగించుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. తనకు తానే తన చుట్టూ ఒక కంచెను ఏర్పాటు చేసుకొని సామాన్యులకు ఆ కంచె దాటి వెళ్లే పరిస్థితి లేకుండా చేశారని.. అదే కాకుండా నియోజకవర్గంలో ప్రతీ పనిలోనూ రజినీ కుటుంబ సభ్యులు వేలు వేలు పెట్టడం.. పరోక్షంగా తామే ఎమ్మెల్యేలుగా భావించి అధికారాన్ని వినియోగించడం.. ఆమె ఓటమికి కారణమయ్యాయని అంటున్నారు. నియంతగా మారిన రాజుల్ని ప్రజలు ఎలా తరిమికొట్టారో.. అదే విధంగా ప్రస్తుతం చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలు సైతం రజినీ పేరు చెప్తే అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారని తెలుస్తోంది.2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి బరిలోకి దిగిన రజినీ.. 2024 ఎన్నికల్లో మాత్రం గుంటూరు వెస్ట్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. పార్టీ కార్యకర్తలు సైతం ఆమెను కలవాలంటే మూడు అంచల కంచెని దాటాల్సిన పరిస్థితులు ఉండేవని అంటున్నారు. ఆమె గెలుపు కోసం పనిచేసిన సొంత పార్టీ నేతలే రజినీ చేసిన అరాచకాల గురించి వాపోతుండడం మరింత చర్చనీయాంశం అవుతోంది. సామాన్య ప్రజలు కానీ, మీడియా కానీ మాజీ మంత్రిని సంప్రదించాలన్నా.. ముందుగా తన చుట్టూ ఉండే కోటరిలోని పిఏ లను సంతృప్తి చేస్తే తప్ప ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉండేదనేది పార్టీ వర్గాల్లో ఓపెన్ సీక్రెట్ గా నడిచింది. రజినీకి గుంటూరు వెస్ట్ లో మొదటిలో మంచి పేరు వచ్చినప్పటికీ.. తన చుట్టూ ఉన్న వ్యక్తుల ప్రవర్తన వల్ల ప్రజల్లోకి పూర్తిస్థాయిలో నెగిటివ్ ఇమేజ్ తీసుకెళ్లాయని పలువురు అభిప్రాయప డుతున్నారు. అందుకే చిలకలూరిపేట ప్రజలు లాగా మోసపోతామేమోనని.. గుంటూరు వెస్ట్ లో ఓటమి కట్టబెట్టారని టాక్ ఉంది.మొత్తానికి ఈ వరుస వివాదాలతో ప్రజల ముందుకు కూడా విడుదల రజిని వెళ్లలేని పరిస్థితి నియోజవర్గంలో నెలకొంది. ప్రజల నమ్మకాన్ని ఒమ్ముచేస్తూ.. అధికారం అండతో అడ్డగోలుగా రెచ్చిపోతే.. చివరకు ఈ పరిస్థితే ఎదురవుతుందనే విమర్శలు వస్తున్నాయి. మరి ఈ పరిస్థితి ఎంత వరకు కొనసాగుతుందో చూడాలి.

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీనెలా సమీక్ష

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

గుంటూరు,జూలై2: ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీనెల సమీక్షించి ప్రాధాన్యతల వారీగా లక్ష్యాలు నిర్ణయిస్తామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ...నెల రోజులలోపు నియోజకవర్గంలో చేపట్టాలనుకున్న పనులను గుర్తించామని.. సాగు నీటి కాలువల్లో పూడికతీత పనులు చెయ్యాలని నిర్ణయించామన్నారు. కాల్వల్లో గుర్రపుడెక్క పెద్ద ఎత్తున పేరుకుపోయి ఉందన్నారు. గత ఐదేళ్ళలో ప్రభుత్వం కాల్వల గురించి పట్టించుకోలేదని విమర్శించారు. పూడిక తీత పనులకు గాను మొదటి క్యాబినెట్‌లోనే సీఎం ఆమోదించారని తెలిపారు.

గతంలో పెద్ద కాంట్రాక్ట్‌లు వచ్చి పనులు చేయకుండా చేశామని బిల్లులు తీసుకునేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. రోడ్లపై గుంతలను తాత్కాలంగా పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గుంటూరు ఛానల్ పొడిగింపునకు కూడా నిధులు బ్జడెట్ లో పెట్టాలని అడిగామన్నారు. ఛానల్‌ను పర్చూరు వరకు పొడగించాలంటే మొదటి నుంచి కాలువను వెడల్పు చేయాల్సి ఉందన్నారు. ఛానల్ పొడగింపునకు ఇప్పటికే ప్రతిపాదనలున్నాయని.. వాటి మేరకు బ్జడెట్‌లో నిధులు మంజూరుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు.

## దేవాలయ భూముల వేలం లో భారీగా పెరిగిన ఆదాయం..



దొర్నిపాడు,జులై:02,శ్రీ ప్రస్థానం న్యూస్: మండలంలోని క్రిష్టిపాడు గ్రామం లో వెలసిన శ్రీ నాగేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ భూములకు సంబంధించిన మొత్తం 52.08 ఎకరాలకు కౌలు హక్కుకు బహిరంగ వేలం పాట నిర్వహించగా గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సుమారు రూ.1.47 లక్షలు భారీగా ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వ హణాధికారి బి. చంద్రుడు తెలిపారు. మంగ్ల వారం నాడు స్థానిక శ్రీ, లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ.ఓ. చంద్రుడు, అధ్వర్యంలో పోలీస్ బందోబస్తు మధ్య ఆలయాల భూములకు కౌలు వేలం పాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఓ. చంద్రు డు, మాట్లాడుతూ శ్రీ"నాగేశ్వర స్వామి కి సంబందించి 25.62 ఎకరాలు శ్రీ"లక్ష్మి చెన్న కేశవ దేవాలయం కు సంబంధించి 26.46 ఎకరాలు మొత్తం కలిపి 52.08 ఎకరాల ఆలయ భూములకు కౌలు హక్కుకు వేలం పాట నిర్వహించగా రూ.11.73 లక్షలు పలికినట్లు పేర్కొన్నారు. గత ఏడాది వేలం పాటలో కేవలం రూ.10.26 లక్షలు మాత్రమే రాగా గతంలో కంటే ఈ ఏడాది రూ.1.47 లక్షలు ఆదాయం పెరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసులు, భాస్కరయ్య, ఎస్.ఐ.సురేష్, గ్రామ సర్పంచ్, బి. శివరామిరెడ్డి, గ్రామ పెద్దలు బి. వెంకట రామిా రెడ్డి, ఎస్.రామ చంద్ర రెడ్డి, బి.వెంకటేశ్వర రెడ్డి,బి. రామ క్రిష్ణ రెడ్డి,పి. హరి రెడ్డి,పి. ప్రసాద్ రెడ్డి,ఎం. మహేష్, సంబంధిత ఆలయ సిబ్బంది,గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

## ముబారక్ ఎలక్ట్రానిక్స్ వారి ప్రత్యేక ఫర్నిచర్ తయారీ కేంద్రం...



శ్రీ ప్రస్తానం బనగానపల్లె జూలై 02:నంద్యాల జిల్లా బనగానపల్లి పట్టణంలోని ముబారక్ ఎలక్ట్రానిక్స్ వారి ఆధ్వర్యంలో సొంతంగా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బనగానపల్లె పట్టణంలో ప్రముఖ పేరుగాంచిన ముబారక్ ఎలక్ట్రానిక్స్ వారి ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుండి బనగానపల్లె మరియు చుట్టుపక్కల గ్రామాల వారికి అతి తక్కువ ధరకు సరసమైన ధరలకే వ్యాపారం చేయడం జరుగుతుందని అందులో భాగంగా నేడు బనగానపల్లె పట్టణంలోని దొరకోటకు వెళ్లే రహదారిలో నూతనంగా మంచాలు, సోఫాలు, డ్రెస్సింగ్ టేబుల్ లు మరియు మొదలగు తయారు చేసే యంత్రాలను యాజమాని అల్లా బకాష్ దంపతులు నూతనంగా ప్రారంభించడం జరిగిందని తమ వినియోగదారులు నచ్చినటువంటి వస్తువును చూసి ఆర్డర్ ఇచ్చిన వెంటనే వారంలోనే వినియోగదారుని ఇంటికి పంపియడం జరుగుతుందని ఈ సందర్భంగా యాజమాని అల్లా బకాష్ అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ కార్పెంటర్లు,వాజిబ్, శ్రీనివాసులు,రాముడు,అమ్మబా, మహబూబ్,అన్సర్ తదితరులు పాల్గొన్నారు..

## ఇచ్చిన హామీని 18 రోజుల్లోనే అమలు చేస్తూ పింఛన్ల పంపిణీపై హర్షం

**దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా చంద్రన్న పింఛన్లు పంపిణీ**

**ఓటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజల భరోసాకు, బాగుకు,**

**సంక్షేమానికి కట్టుబడి ఉంది**

**మాజీ మంత్రి కేఎస్ జవహర్**

విజయవాడఇచ్చిన హామీని 18 రోజుల్లోనే అమలు చేసి... దేశ చరిత్రలో నిలిచిపోయేలా పింఛన్ల పండుగ కు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం, చంద్రబాబు సమర్థతపై హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ రెడ్డికి రూ. 1000 పెంచడానికి ఐదేళ్లు పడితే... చంద్రబాబు అధికారం చేపట్టిన 18 రోజుల్లోనే పెంచిన వెయ్యితో పాటు ఇస్తానన్న బకాయిలతో ఇంటివద్దకే రూ. 7000 తెచ్చి ఇచ్చి పండుటాకులకు పండుగ తెచ్చారని తెలిపారు. నాడు వాలంటీర్ల వంకతో జగన్ రెడ్డి పింఛన్ దారులకు పింఛన్ ఇవ్వకుండా ఎండల్లో తిప్పి 60 మంది ప్రాణాలు తీశాడని మండి పడ్డారు. ఆ శాపమే జగన్ రెడ్డిని వెంటాడిందని పేర్కొన్నారు. ఒక్క ఛాన్స్ అంటే జనం, ఉద్యోగస్తులు మోసపోయి అధికారం ఇచ్చారని.. అదికారం ఇచ్చిన జనానికే జగన్ రెడ్డి వాత పెడితే వారు మళ్లీ చంద్రన్న పాలనను కోరుకుని అఖండ మెజార్టీని అందించారని జవహర్ తెలియజేశారు. కె.ఎస్ జవహర్ మాట్లాడుతూ.. నేడు రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ ఒక పండుగ వాతావరణంలా జరిగింది. జగన్ రెడ్డి వాలంటీర్లు లేకుంటే పింఛన్ లు ఇవ్వలేనని చెప్పిన అసమర్థుడు. నేడు సచివాలయ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులతో ఒక్క రోజే 95.5 శాతం పింఛన్ల పంపిణీ చేశాం. పెంచిన పింఛన్ల పంపిణీ చారిత్రాత్మకమైన విషయం. రౌతు కొద్ది గుర్రం అన్నట్లు రాష్ట్రంలో పాలనను చంద్రబాబు గాడిలో పెట్టి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పింఛన్ దారులకు నేడు చంద్రబాబు దేవుడిగా ఉన్నారు... పేదల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్ అందించిన ఆపద్బాంధవుడు చంద్రబాబు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణం

**.పదవి విరమణ పొందిన బాలస్వామిని సన్మానిస్తున్న ఆరోగ్య సిబ్బంది.**





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సర్వ సాధారణమని ఆలమూరు వైద్యాధికారులు అమర్నాథ్ రెడ్డి, గాయత్రిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న బాలస్వామి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పదవి విరమణ పొందిన బాలస్వామిని శాలువలతో, పూలమాలతో, బొకేలు అందించి ఘనంగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గా విధుల పట్ల నిబద్ధతతో క్రమశిక్షణతో ప్రజలకు ఆరోగ్యం పట్ల ఎన్నో సేవలను అందించారని ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ విధుల పట్ల క్రమశిక్షణతో మెదగాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పదవీ విరమణ పొందాల్సి వస్తుందని అన్నారు. మిగిలిన జీవితాన్ని బాలస్వామి ఆనందంగా ఆహ్లాదకరంగా ఆయురారోగ్యాలతో గడపాలని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ నరసింహారావు, ఎమ్మెల్ హెచ్ పి లు సుస్మిత, రాజేశ్వరి తదితరులు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ బాల నరసింహులు, పలువురు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదల అభివృద్ధి చంద్రన్న తోనే సాధ్యం.

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.**

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందిస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ.**





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-నిరుపేదల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బెస్త కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్రం అధోగతి పాలవుతున్న తరుణంలో చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించాలని దృఢ సంకల్పంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పెంచుతామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు పెంచిన పెన్షన్ తో పాటు నిలిచిపోయిన మూడు నెలల బకాయిలను కలిపి మొత్తం ఇవాళ అందజేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరెన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర , టిడిపి మండల నాయకులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, యర్రం ప్రతాపరెడ్డి, జంగా వెంకటేశ్వర్ రెడ్డి, పోలా గురుమూర్తి, అల్లడి చంద్రశేఖర్ యాదవ్, చిన్ని కృష్ణ యాదవ్, లక్ష్మీకాంత్ యాదవ్, బాలరాజు యాదవ్, రాజు యాదవ్, మోహన్ యాదవ్, శ్రీనివాసులు యాదవ్, వెంకటసుబ్బయ్య యాదవ్, శివ యాదవ్, కొమ్మలపాటి రాజారావు, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు, ఆయా సచివాలయాలకు చెందిన సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీని వెంటనే యం.పీ.పదవి నుండి బర్తరఫ్ చేయాలి.....

**విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ.....**



లౌకిక భారతదేశంలో అన్ని మతాలనూ సమానంగా చూడాలన్న అంబేత్కర్ మహాశయుడు ఏర్పరచిన భారత రాజ్యాంగం యొక్క నిర్దేశాన్ని కూడా తుంగలో తొక్కి "ఓటు బ్యాంకు" రాజకీయాల కోసం నిన్న లోక్ సభలో ఇండియా కూటమి ప్రతిపక్ష కూటమి , కాంగ్రెస్ పార్టీ సభా నాయకుడు రాహుల్ గాంధీ మెజారిటీ ప్రజలు నివసించే భారతదేశంలో ఉన్న హిందువుల పట్ల అనుచితమైన ,తీవ్రమైన వ్యాఖ్యలను సభాముఖంగా చేయడం గర్హనీయం.... " హిందువులు ఎప్పుడూ హింస....హింస... హింస... చేస్తుంటారని అసత్యం... అసత్యం.... అసత్యాన్నే పలుకుతుంటారని తీవ్రమైన మతవిద్వేషాన్ని కలిగి ఉంటారని హిందూ సనాతన ధర్మం పై ఏమాత్రం అవగాహన లేని రాహుల్ గాంధీ గౌరవ రాజ్యసభ లో అనడం" అతని తెలివితక్కువ తనానికీ నిదర్శనమనీ ,తాను రాజీనామా చేసిన కేరళలోని "వాయనాడ్" నుండి తన చెల్లెలైన ప్రియాంకా గాంధీని గెలిపించుకోవడానికి ఇంతనీచానికి దిగజారి మాట్లాడటం రాహుల్ గాంధీ కే చెల్లిందని ఈరోజు విశ్వ హిందూ పరిషత్ - బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఉ: 11:30 కు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు గల గాంధీ మహాత్ముని విగ్రహం ముందు జరిగిన నిరసనధర్నా లో కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ దుయ్యబట్టారు. ఇంకా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని హిందువులంతా రూ చీము,నెత్తురు లేక ఉన్నారా...??? తమ ధర్మాన్ని ఇంతలా అవమానిస్తున్న రాహుల్ గాంధీని గుడ్డిగా సమర్థించడం సబబేనా అని ప్రశ్నించారు.....కర్నూలు జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్ మాట్లాడుతూ 75 సం.లుగా కాంగ్రెస్ పార్టీ మతరాజకీయాలను,ఓటుబ్యాంకు రాజకీయాలను చేస్తూ తన పబ్బాన్ని గడపాలని చూస్తోందనీ కాంగ్రెస్ చేసే అన్ని చర్యలనూ హిందూ సమాజం గమనిస్తున్నదనీ,సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పాలని హిందూ సమాజాన్ని కోరుతూ....నిన్న లోక్ సభలో హిందువుల గురించి అనుచితంగా మాట్లాడిన రాహుల్ గాంధీ ని పార్లమెంట్ సభ్యత్వాన్ని బర్తరఫ్ చేయాలని, బేషరతుగా అశేష హిందూ సమాజానికి బహిరంగంగా, సభాముఖంగా క్షమాపణలు తెలియజేయాలనీ, లేని పక్షంలో విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో క్షమాపణ చెప్పే వరకూ నిరాహార దీక్షలు, ధర్నాలు,రాస్తారోకోలు నిరంతరం కొనసాగుతాయనీ, నిరసనను జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప జేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.....విభాగ్ బజరంగ్ దళ్ కన్వీనర్ నీలి నరసింహ,జిల్లా సహకార్యదర్శులు గోవిందరాజులు ఈపూరి నాగరాజు, జిల్లా బజరంగ్దళ్ టోలీ సభ్యులు సాయిరామ్, రాము, నగర ఉపాధ్యక్షులు శివపురం నాగరాజు, ప్రఖండ కార్యకర్తలు కరణం సుధాకర్, దాదిపోగు రాజు, దాదిపోగు చంద్రన్న, రాంబాబు, సంజీవయ్య,బాబురావు, త్రిలోక్నాథ్, నరసయ్య, ఓబులేే, మధు, నరసింహ విభాగ్ పవన్, జిత్తు, సాయినాథ్, రక్షిత్, సుశాంత్, పనింద్ర,జేపీ జయప్రకాశ్ సింగ్, మహేంద్ర సింగ్, వెంకటేష్ సింగ్, శివా సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



కర్నూల్ ఆగష్టు నెల మూడవ వారంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరగనున్న జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కి చెందిన నిహాళ్ ( 12 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో) కీయాన ( 10 సంవత్సరాల లోపు బాలికల విభాగం లో) ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ జస్మిత్ కౌర్ శేఖాన్ తెలిపారు. విద్యార్థులు ఈనెల 22 నుంచి 24 వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలలో 8వ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు.

## విద్యావ్యవస్థకు తూట్లు... కార్పొరేట్లకు కోట్లు....

**పేద విద్యార్థికి అందని ద్రాక్షగా ప్రైవేటు విద్య**

**నంద్యాల జిల్లాలో జోరుగా సాగుతున్న ప్రైవేట్ విద్యా వ్యాపారం.....**

**పట్టించుకోని విద్యాశాఖ అధికారులుX ....**

**సర్కారు మారిన విద్యావ్యవస్థలో కనిపించని మార్పు..**

**.ఆదేశాలకే పరిమితమైన విద్యాశాఖ....**

నంద్యాల జూలై 02నంద్యాల జిల్లాలో ,గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యాపారం జోరుగా సాగుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం విశేషం.పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేటు విద్యా సంస్థలు ఆశలు చూపించి జాయిన్ చేస్తూ కోట్లకు కోట్లు గడిస్తున్నారు. అధిక ఫీజులతో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తూ విద్యార్థులను అధిక ఫీజులతో మనోవేదనకు గురి చేస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు వారి సంస్థల్లో జాయిన్ అయ్యే ముందు డిజిటల్ లో సినిమా చూపించి వారి విద్యాసంస్థ పేద మధ్య తరగతి కుటుంబాల వారికి అనుకూలంగా ఫీజులు ఉంటాయని నమ్మబలికారు.తీరా అడ్మిషన్ ఇచ్చిన తరువాత ఎగ్జామ్ ఫీజులని, యూనిఫామ్ ఫీజులని, బుక్స్ ఫీజులని, అడ్మిషన్ ఫీజులని వేలకు వేలు దొడ్డిదారిన దోచుకుంటున్నారు. కళాశాలలో చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్ ద్వారా ఉచిత విద్యను అందిస్తామని స్కాలర్షిప్ తోనే చదవచ్చని ఆశలు పెట్టి తీరా అడ్మిషన్ ఇచ్చిన తరువాత ఎగ్జామ్ ఫీజులని, యూనిఫామ్ ఫీజులని, మెటీరియల్ ఫీజులని, అడ్మిషన్ ఫీజులని వీళ్లకు వేలు దొడ్డిదారిన దోచుకోవటం పరిపాటిగా మారింది. చిన్నచిన్న గదుల్లో విద్య బోధన చేయటం మరియు కనీస విద్యార్హత లేకుండా ఉన్నవారికి ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పెట్టుకొని నడిపిస్తున్నారు. విద్యార్థులు జాయిన్ అయిన తరువాత అనేక పేర్ల మీద డబ్బులు గుంజటం వారికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. తల్లిదండ్రులను జలగల్లా పీకుతూ సర్టిఫికెట్లు ఇవ్వమని మనోవేదనకు గురి చేస్తున్నారు. చేరే ముందు నమ్మించి చేర్పించుకున్నారని నమ్మి జాయిన్ అయితే అనేక పేర్ల మీద డబ్బులు గుంజినట్టేట ముంచారని తల్లిదండ్రులు గోడు వెళ్ళబోస్తున్నారు. సరైన వసతులు లేకపోయినా ఉన్నట్లు అనుమతి పొంది అధికారులను మంచిగా చేసుకుని వారికి ఇచ్చే మామూళ్లను వాళ్లకు ఇస్తూ స్కూళ్లను నడిపిస్తున్నారు. అధికారులను నిలదీసిన వాళ్లకు అధికారులు మీరు ఎందుకు జైన్ అయ్యారు. ప్రైవేట్ సంస్థలు అంటే ఇలాగే ఉంటాయి మీకు ఇష్టమైతే ఉండండి కష్టమైతే మానేయండి అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనం కనిపిస్తుంది .అంతేగాని విద్యార్థులను రాసిరంపాన పెడుతున్న విద్యా సంస్థలపై ఏ రకమైన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇంత నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న అధికారులు ఉంటే పేద మధ్య తరగతి కుటుంబాలు విద్యార్థిని విద్యార్థులు ఎలా చదువులు ముందుకు వెళ్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముగాస్తున్న విద్యాశాఖ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి అని పలువురు కోరుతున్నారు.నంద్యాల విద్యా శాఖ పరిధిలో ఎన్ని ప్రవేటు పాఠశాలలు,ఎన్ని ప్రవేటు కళాశాలలు ఉన్నాయి వాటికి అన్నిటికీ అనుమతులు ఉన్నాయి అడిగినా విద్యాశాఖ నుంచి సమాచారం ఉండదు.ల్యాబ్స్,ప్లే గ్రౌండ్,పార్కింగ్ లాంటి సదుపాయాలు ఏ విద్యా సంస్థల్లో వెళ్ళల్లో లెక్కపెట్టి వచ్చు.కొన్ని పాఠశాలలకు తడికెలు,రేకుల షెడ్లలో నిర్వహిస్తున్న అధికారులు తనిఖీలు చేస్తే ఒట్టు.రెండేళ్లుగా విద్యార్థి సంఘాలు,పాత్రికేయులు ఆధారాలతో సహా పుస్తకాలు,స్టేషనరీ విక్రయిస్తున్నారని సమాచారం అధికారులకు ఇచ్చినా చేస్తాం,చూస్తాం అనే సమాధానం తప్ప చర్యలు శూన్యం.అసలు విషయం ఏమంటే పాఠశాలలు,కళాశాలల్లో పుస్తకాలు,స్టేషనరీ విక్రయిస్తే చూసి,చూడనట్లుగా వ్యవహరిస్తే ఆదాయంలో 10 శాతం విద్యా శాఖలో ఉన్నతాధికారులకు లంచం ఇస్తున్నట్టు తెలిసింది.నేటివరకు విద్యా శాఖ తనిఖీలు ఎందుకుచేపట్టలేదో అర్థం అవుతుంది.మరో వైపు పాఠశాలలు,కళాశాలలు రెన్యువల్ కు 30 నుంచి 50 వేలు లంచం ఇస్తేనే రెన్యువల్ ఇస్తారని కొందరు విద్యా సంస్థల అధినేతలు చెప్పుకొస్తున్నారు.అధికారులను కలుద్దాం అనుకునే వారికి ఎప్పుడూ కనిపించరు.ఫోన్ లు ఎత్తరు ఏమంటే కలెక్టర్ మీటింగ్ అని చెప్పుకొస్తున్నారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757